


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 277 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 10 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :277 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 10 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## ‘మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి

### క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి

- మిగతా 2లో

## నేడు విశాఖ వెళుతున్న జగన్..

### స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

- మొన్న విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- ఎనిమిది మంది కార్మికుల దుర్మరణం
- ఘటనపై ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జగన్



**పెన్ పవర్ డెస్క్:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ రేపు విశాఖలో పర్యటించనున్నారు. ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ... బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను

- మిగతా 2లో



## హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- తెలంగాణకు రెండ్రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ
- ఈదురుగాలులకు కూలిన చెట్లు, నిలిచిన విద్యుత్ సరఫరా
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**పెన్ పవర్ డెస్క్:** నైరుతి రుతుపవనాల ఆగమనానికి ముందే తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, రాష్ట్రంలోని పలు

- మిగతా 2లో



## బాణసంచా గోదాంలో భారీ పేలుడు..

### ఏడుగురు కార్మికులు సజీవ దహనం

**పెన్ పవర్ డెస్క్:** రాజస్థాన్ రాష్ట్రంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం (జూన్ 9) జైపూర్‌లోని ఓ అక్రమ బాణసంచా గోదాంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు సజీవ దహనం అయ్యారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం

- మిగతా 2లో



# వృద్ధి రేటు పెంపుపై సీఎం చంద్రబాబు ఫోకస్..

## పనితీరు ఆధారంగా శాఖలకు స్కోరింగ్

- వివిధ శాఖలకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు నిర్దేశించిన సీఎం
- పనితీరు ఆధారంగా స్కోరింగ్ విధానం అమలుకు నిర్ణయం
- ప్రతి నెలా 12వ తేదీన ఆర్థిక నివేదికల రూపకల్పన
- ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుపై ఆలోచన
- 2047 స్వర్ణాంధ్ర లక్ష్య సాధన కోసం డేటా ఆధారిత పాలనపై దృష్టి

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేం దుకు, వృద్ధి రేటును పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాచరణ ప్రారంభించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) లక్ష్యాలు, ప్రభుత్వ శాఖల పనితీరును కొలిచే కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల (కేపీఐ)పై ఉన్నతాధికా రులతో సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, రవాణా, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో వివిధ శాఖలకు కేపీఐలను సీఎం నిర్దేశించారు. జాతీయ సగటు కంటే వెనుకబడిన సూచికలను మెరుగుపరచడమే కాకుండా, అగ్రశ్రేణి రాష్ట్రాలతో సమానంగా లక్ష్యాలను చేరుకోవాలని స్పష్టం చేశారు. కేవలం నిర్దేశిత లక్ష్యాలే కాకుండా, వాస్తవ వృద్ధి (రియల్ గ్రోత్) ఆధారంగా శాఖల పనితీరును అంచనా వేసేందుకు స్కోరింగ్ విధానాన్ని అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. రాష్ట్ర, క్షేత్రస్థాయి ఆర్థిక స్థితిగతులను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకు ప్రతి నెలా 12వ తేదీన ఆర్థిక నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలపై పెట్టే వ్యయం, ఆర్థిక కార్యకలాపాలను 3.5 రెట్లు పెంచేలా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఆర్థిక వ్యవహారాలను రియల్ టైంలో

- మిగతా 2లో



## వైసీపీ ‘శవ రాజకీయాలు’ చేస్తోంది

- విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించిందన్న నారాయణ
- సీఎం, డిప్యూటీ సీఎం, లోకేశ్ ఘటనను పర్యవేక్షిస్తున్నారని వెల్లడి
- 2029 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు మళ్లీ గుణపాఠం చెబుతారని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించిందని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్న ఆయన, ఈ ప్రమాదం నేపథ్యంలో తాను తిరుపతిలో పాల్గొనాల్సిన అధికారిక కార్యక్రమాన్ని కూడా రద్దు చేసుకున్నట్లు వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం, తక్షణ సహాయక చర్యలు

- మిగతా 2లో



## ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాల సృష్టిపై హైకోర్టు ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వ భూములకు నకిలీపట్టాల సృష్టిపై సిట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఖానామెట్ భూములకు నకిలీ పట్టాలు సృష్టించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ భూమి తనదంటూ పిటిషన్ దాఖలు చేసిన ఇట్టిగా ప్రాపర్టీస్‌కు రూ.5లక్షల జరిమానా

- మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స
- బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలని వ్యాఖ్య
- మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

- మిగతా 2లో

## ఢిల్లీ హోటల్ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతి

- ఆసుపత్రిలో ఉన్న కుటుంబ పెద్దను చూసేందుకు వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న బంధువులు
- ఈ విషయం తెలియకుండానే, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు కన్నుమూత
- ప్రమాదంతో గుర్గావ్ అగర్వాల్ కుటుంబంలో ఎవరూ మిగలకుండా పోయిన వైనం
- హోటల్ యాజమాని, వంట మనిషిని అరెస్ట్ చేసిన పోలీసులు

- మిగతా 2లో



### తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

## రాజ్య సభ నామినేషన్ తిరస్కరణ

**పెన్ పవర్ డెస్క్:** రాజ్య సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను నామినేషన్‌లో ఆమె వెల్లడించలేదని బీజేపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం (ఈసీ) ఈ నిర్ణయం తీసుకుంది. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో బీజేపీ అభ్యర్థి ఎన్నిక

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# బెజవాడలో కమ్యునిస్టులు ఎక్కడ? నాడు శాసించి... నేడు

విజయవాడ అంటే ముందుగా గుర్తుకొచ్చేది కమ్యునిస్టులు. ఒకప్పుడు బెజవాడలో కమ్యునిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. విజయవాడ నగరంలో ఎక్కువగా కమ్యునిస్టు ఓటు బ్యాంకు ఉండేది. సీపీఎం, సీపీఐ బలంగా ఉండేవి. విజయవాడ నగర పాలక సంస్థను కూడా కమ్యునిస్టులు చేజిక్కించుకున్నారు. 1981 నుంచి 1999 వరకూ నగరపాలక సంస్థలో కమ్యునిస్టులు రాజ్యమేలారు. అన్ని డివిజన్లపై పట్టుండేది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ పలుమార్లు విజయం సాధించింది. కానీ 1999 లో టి. వెంకటేశ్వరరావు చివరి మేయర్ గా కమ్యునిస్టుల తరుపున పనిచేశారు. తర్వాత ఇంత వరకూ కార్పొరేషన్ కూడా దక్కలేదు.

**మారుతున్న పరిస్థితుల్లో...**

మారుతున్న రాజకీయ పరిస్థితుల కారణంతో కమ్యునిస్టుల ఓటు బ్యాంకు కూడా చెల్లాచెదురయినట్లు కనిపిస్తుంది. విజయవాడలో కమ్యూనిస్టులు పూర్తిగా కనుమరుగయ్యారని చెప్పలేం కానీ, వారి ప్రాభవం మాత్రం కాలక్రమేణా భారీగా తగ్గిపోయింది. ఒకప్పుడు బెజవాడను శాసించిన కమ్యూనిస్టు పార్టీలు, నేడు స్వతంత్రంగా గెలిచే స్థాయిని కోల్పోయి, ప్రధాన పార్టీలతో పొత్తుల మీదే ఆధారపడే స్థితికి చేరుకున్నాయి.బెజవాడలో కమ్యూనిస్టుల పరిస్థితికి సంబంధించిన ముఖ్య విషయాలు:దశాబ్దాల క్రితం ఆధిపత్యం: స్వాతంత్రోద్యమ కాలంలో, ముఖ్యంగా 1934లో విజయవాడలోనే ఆంధ్రా కమ్యూనిస్టు ఉద్యమం పురుడు పోసుకుంది. 1980లు, 90ల వరకు నగరపాలక సంస్థలో తిరుగులేని శక్తిగా ఉండేవి. విజయవాడకు తొలి మేయర్‌గా సీపీఐ నేత టి.వెంకటేశ్వరరావు పనిచేయడం దీనికి నిదర్శనం.

**ఆధిపత్య పోరుతోనే...**

సీపీఐ, సీపీఎంల మధ్య ఆధిపత్య పోరు, కార్మిక సంఘాల్లో తగ్గిన పట్టు, మారుతున్న రాజకీయ సమీకరణాల వల్ల నగరంలో వీరి ఓటు బ్యాంకు గణనీయంగా పడిపోయింది.ప్రత్యక్ష ఎన్నికల్లో విజయాలు అంతంత మాత్రమే అయినప్పటికీ, కార్మిక, ప్రజా సమస్యలపై నిరసనలు, పోరాటాల్లో వామపక్షాలు ఇప్పటికీ క్రియాశీలకంగానే పనిచేస్తున్నాయి. అయినా సరే కమ్యునిస్టులు గెలిచేటంతగా తమ బలాన్ని పెంచుకోలేకపోతున్నాయి. ప్రజాసమస్యలపైన, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్నప్పటికీ కమ్యునిస్టులకు ఓట్లు రాలడం లేదు. దీంతో పట్టున్న బెజవాడ నగరం ఎర్రన్న చేతుల్లో నుంచి చేజారిపోయినట్లే కనిపిస్తుంది. ఇక పుంజుకునే అవకాశాలు కూడా కనిపించడం లేదు. టీడీపీ, వైసీపీ, బీజేపీలు క్రమంగా బలపడటంతో కమ్యునిస్టుల ఓటు బ్యాంకు చెల్లాచెదురయింది.

# ‘మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనంగా రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఈ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, “అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాను, ఇది నా బాధ్యత” అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు.ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. “నిన్న సాయంత్రం 4:10 గంటలకు ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ.25 లక్షలు జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం” అని తెలిపారు.

ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. “ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశారు. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి” అని వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. “గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా ‘అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి’ అని వేడుకున్నాడు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి” అని అన్నారు.గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ.15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కార్మికుల కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్రకు రానున్న భారీ పెట్టుబడుల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఢిల్లీ హోటల్ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతి

ఢిల్లీలో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాద విషాదంలో మరో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తన కుటుంబ సభ్యులు ఎనిమిది మందిని కోల్పోయిన 80 ఏళ్ల రాధే శ్యామ్ అగర్వాల్, ఆ చేదు నిజం తెలియకుండానే మంగళవారం కన్నుమూశారు. దీంతో గురుగ్రామ్‌కు చెందిన అగర్వాల్ కుటుంబం మొత్తం తుడిచిపెట్టుకుపోయింది.

శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న రాధే శ్యామ్ అగర్వాల్ ఢిల్లీలోని సాకేత్ మాక్స్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఆయన్ను చూసుకునేందుకు గురుగ్రామ్‌లో నివసించే ఆయన కుమారుడు వివేక్ అగర్వాల్, కోడలు, మనవరాళ్లతో సహా మొత్తం ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఢిల్లీకి వచ్చారు. వీరంతా ఆసుపత్రికి సమీపంలోని మాల్వియా నగర్‌లో ఉన్న ‘ఫ్లరిష్ స్టే’ అనే హోటల్‌లో బస చేశారు.

జూన్ 3న ఉదయం 8:30 గంటల సమయంలో ఆ హోటల్‌లోని వంటగదిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో వివేక్ అగర్వాల్ కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో పాటు మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబానికి ఇంతటి ఘోరం జరిగిందన్న విషయం తెలియని రాధే శ్యామ్, తన వాళ్లెవరూ పలకరించడానికి రావడం లేదని ఆసుపత్రి సిబ్బందిని నిరంతరం ఆరా తీస్తుండేవారు. చివరకు ఆయన కూడా చికిత్స పొందుతూ మృతి చెందడంతో, ఆ కుటుంబంలో ఒక్కరు కూడా మిగలకుండా పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు, హోటల్ యజమాని లవకేశ్ బజాజ్, వంట మనిషి కేశవ్ నేగిని అరెస్ట్ చేశారు. భవన నిర్మాణం, అగ్నిమాపక భద్రతా నిబంధనల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ దుర్ఘటనతో గురుగ్రామ్‌లోని అగర్వాల్ కుటుంబ నివాసం మూగబోయింది.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధితులు కోరుతున్న పరిహారం గొంతెమ్మ కోరిక కాదని, ప్రభుత్వం వారి డిమాండ్లను తక్షణమే అంగీకరించాలని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్‌ను తమ తాబేదార్లకు కట్టబెట్టేందుకు, ప్రైవేటీకరణ చేసేందుకే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రల వల్లే ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆరోపించారు.

స్టీల్ ప్లాంట్ నుంచి సమర్థులైన, అనుభవజ్ఞులైన అధికారులను దొడ్డిదారిన బదిలీ చేయడం వల్లే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుందని బొత్స విమర్శించారు. ఇప్పటికే దాదాపు 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని, ఇకనైనా బలవంతపు వీఆర్ఎస్ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ‘ఎల్జీ పాలిమర్స్’ తరహాలో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ విషయంలో వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. అలాగే, బాధితులను పరామర్శించేందుకు జగన్ రేపు విశాఖలో పర్యటిస్తారని వెల్లడించారు.

## బాణసంచా గోదాంలో భారీ పేలుడు.. ఏడుగురు కార్మికులు సజీవ దహనం

మొదటి పేజి తరువాయి

అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించారు. జైపూర్‌లోని తలాయ్ కాలనీలో అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచిన ఓ ఇంట్లో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. భారీ పేలుడు తర్వాత మంటలు వేగంగా వ్యాపించడంతో పలువురు కార్మికులు లోపల చిక్కుకుపోయారని తెలిపారు. ఏడుగురూ కాలిన గాయాలతో మరణించారని జైపూర్ ఏసీపీ వినోద్ శర్మ ధృవీకరించారు.

వీరిలో ఐదుగురు ఎస్ఎంఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా.. ఒకరు అప్పటికే మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. మరొకరు ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. మృతులను సమీర్, ఆబిద్, నాసిర్, అబ్దుల్ వాహిద్, బిలాల్‌గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిల్వ ఉంచిన అత్యంత మండే స్వభావం గల పదార్థం పేలుడుకు కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. పేలుడు తర్వాత భారీగా ఎగసిపడుతోన్న మంటల నుంచి తప్పించుకోవడానికి కార్మికులు పరుగులు తీయడంతో అక్కడ భయానక వాతావరణం నెలకొందని ప్రత్యక్ష సాక్షులు వివరించారు. అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి లోపల చిక్కుకున్న పలువురిని బయటకు తీశారు. కాగా, ఈ ఘటనపై రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, మాజీ సీఎం అశోక్ గ్లెహాట్ సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాల సృష్టిపై హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

విధించింది. నకిలీ పట్టాల వ్యవహారంలో రెవెన్యూ అధికారుల పాత్రపైనా సీఐడీ దర్యాప్తునకు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.ఈ వ్యవహారంపై ఐపీఎస్ అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేయాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. నాలుగు వారాల్లోగా నివేదిక సమర్పించాలని జస్టిస్ నగేశ్ భీమపాక ఆదేశాలు ఇచ్చారు. గతంలో టీజీఐఐసీ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ ఇట్టిగా ప్రాపర్టీస్ అనే సంస్థ హైకోర్టులో సవాల్ చేసింది. ఖానామెట్‌లో 15 ఎకరాలను కొనుగోలు చేశామని పిటిషన్ వేసింది. అయితే, ఖానామెట్‌లో ఈ భూమిని 1997లోనే టీజీఐఐసీకి ప్రభుత్వం కేటాయించడం గమనార్హం.

## వృద్ధి రేటు పెంపుపై సీఎం చంద్రబాబు ఫోకస్..

- మొదటి పేజి తరువాయి

పర్యవేక్షించేందుకు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలనే ఆలోచనను కూడా పంచుకున్నారు.

2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా ఆధారిత పాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్‌పోర్టుల వంటి కీలక ప్రాజెక్టులతో ఆర్థిక వ్యవస్థకు ‘మల్టిప్లైయర్ ఎఫెక్ట్’ తీసుకురావాలని సూచించారు. కేపీఐలు మెరుగ్గా ఉంటేనే రాష్ట్ర వృద్ధి రేటు పెరుగుతుందని, ప్రతి రంగంలోనూ గ్రాస్ వాల్యూ అడిషన్ (జీవీఏ) పెంపుపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి అన్నారు.

## నేడు విశాఖ వెళుతున్న జగన్..

- మొదటి పేజి తరువాయి

ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నిన్న సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లో ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

## హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- మొదటి పేజి తరువాయి

జిల్లాలకు భారత వాతావరణ శాఖ ‘ఎల్లో అలర్ట్’ జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం కూడా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగనుంది. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

**హైదరాబాద్‌లో భారీ వర్షం**

గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న భాగ్యనగరవాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, ట్యాంక్ బండ్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రాంనగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈదురు గాలుల ధాటికి రాంనగర్ వీఎస్టీ రోడ్డు, హైదర్‌గూడ తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ముషీరాబాద్‌తో పాటు నగరంలోని పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## వైసీపీ ‘శవ రాజకీయాలు’ చేస్తోంది

- మొదటి పేజి తరువాయి

అందించడంపైనే ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ ఘటనను పర్యవేక్షిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. అయితే, ఈ విషాదాన్ని ఆసరాగా చేసుకుని వైసీపీ దారుణమైన శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికిన ఆయన, 2029 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు మళ్లీ తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇక గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన 56 ఫిర్యాదుల్లో 60 శాతానికి పైగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల వల్లే ప్రజలు నేటికీ ఇబ్బందులు పడుతున్నారని, వీటి పరిష్కారానికి మంత్రుల కమిటీ పనిచేస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు వారానికోసారి దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నారని, వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్య సభ నామినేషన్ తిరస్కరణ

- మొదటి పేజి తరువాయి

ఏకగ్రీవమైంది.కాగా, మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్య సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలోని బలాబలాల ప్రకారం రెండు స్థానాలను బీజేపీ సునాయాసంగా కైవసం చేసుకోనుండగా.. ఒక స్థానం కాంగ్రెస్?కు దక్కే అవకాశం ఉంది. ఈ మూడో సీటు కోసం కాంగ్రెస్ తరుపున మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలు చేశారు. అయితే, హైదరాబాద్?లో నమోదైన క్రిమినల్ కేసు వివరాలు, ఆస్తులు, బ్యాంక్ లావాదేవీల వివరాలను ఉద్దేశపూర్వకంగానే మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాల్లో దాచిపెట్టారని బీజేపీ అభ్యర్థి ఈసీకి ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదును పరిశీలించిన రిటర్నింగ్ ఆఫీసర్ మీనాక్షి నటరాజన్ నామినేషన్?ను రిజెక్ట్ చేశారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ పరిశీలన ప్రక్రియలో తిరస్కరణకు గురి కావడంతో మధ్యప్రదేశ్?లోని మూడవ రాజ్యసభ స్థానానికి కూడా పోటీ ముగిసింది. బీజేపీ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఈసీ ప్రకటించింది. నామినేషన్ తిరస్కరణపై న్యాయపరంగా పోరాటం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.

# పండగలా ఊరూవాడా యోగా శిక్షణ కార్యక్రమాల జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





విజయవాడ, పెన్ పవర్, జూన్, 09, యోగాంధ్ర–2026లో భాగంగా ప్రజా ఉద్యమంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. స్వర్ణాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. విజయవాడ అర్బన్ పరిధిలో బీఆర్‌టీఎస్ రోడ్డులో మంగళవారం ఉదయం యోగా అభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులు, ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి, గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశం, స్ఫూర్తిపథంతో జిల్లాలో ఊరూవాడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డు, బెరం పార్కు తదితర ప్రాంతాలతో పాటు ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, ఆలయాలు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా ప్రతిచోటా యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరినీ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర, ఆరోగ్యాంధ్ర నిర్మాణం లక్ష్యంగా రాష్ట్రమంతటా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆయుష్, వైద్య ఆరోగ్యం, పురపాలక, రెవెన్యూ, పంచాయతీరాజ్, యువజన సంక్షేమం, విద్య ఇలా వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని.. వీటిలో సమాజంలోని ప్రతిఒక్కరినీ భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో రోజుకో థీమ్‌తో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే పోలీస్ థీమ్ యోగా జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు పదివేల మంది యోగా ట్రైనర్లు ఉన్నారని.. వీరి శిక్షణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజూ 45 నిమిషాలు యోగాను అభ్యసిస్తే జీవనశైలి వ్యాధుల నుంచి దూరంగా ఉండొచ్చని.. 60 నుండి 70 శాతం వరకు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు.

ప్రతి కుటుంబంలో అందరూ యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగాభ్యాసం ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు ఏకాగ్రత, శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతి తదితరులు పాల్గొన్నారు...

# మహిళా గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





గుంటూరు, పెన్ పవర్, జూన్, 09, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మహిళల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ఈ సందర్భంగా గుంటూరు 25వ డివిజన్ కొత్త కాలనీకి చెందిన దేవ కుమారి అనే మహిళ, తమ ఆధార్ కార్డుకు పొరపాటున ఐటీ రిటర్న్ అనుసంధానం కావడంతో "తల్లికి వందనం" పథకం కింద రావాల్సిన ఆర్థిక సాయం అందడం లేదని వివరించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. బ్రాడీపేటకు చెందిన లక్ష్మమ్మ తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేయగా, సంబంధిత అధికారులు అర్హతలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తమ విధిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు ముందస్తు జాగ్రత్తలు అవసరం మహిళా కమిషన్ డా. రాయపాటి శైలజ





గుంటూరు, పెన్ పవర్, జూన్, 09, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ, తెనాలి పట్టణంలోని ఐతానగర్ కళ్యాణ మండపంలో బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ మరియు వైద్య సలహా శిబిరాన్ని సందర్శించరు. ఈ సందర్భంగా వైద్య బృందం, నిర్వాహకులతో సమావేశమై శిబిర నిర్వహణ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడం, ఆరోగ్య అవగాహన పెంపుపై ఆమె సందేశాన్ని అందించరు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. క్యాన్సర్‌పై భయంతో కాకుండా అవగాహనతో ముందుకు రావాలి రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు ఆరోగ్య రక్షణకు

కీలకం మహిళల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెరగడం సమాజానికి ఎంతో అవసరం. ఆరోగ్యకరమైన జీవనశైలి అనేక వ్యాధులను దూరం చేస్తుంది.

# సాంఘిక శాస్త్రం సిలబస్ ను తగ్గించాలి



భట్టిప్రోలు, పెన్ పవర్, (జూన్ 9) రాష్ట్ర సంఘం అధ్యక్షులు యన్ వెంకటేశ్వర్లును మంగళవారం బాపట్లలో మర్యాదపూర్వకంగా కలిసి,సాంఘిక శాస్త్రంలో సిలబస్ ఎక్కువగా ఉందని తగ్గించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్,సాంఘిక శాస్త్ర సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది,, సార్ స్పందిస్తూ" ఇటీవల పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో జరిగినా సమన్వయ సమావేశంలో సాంఘిక శాస్త్రం సిలబస్ ఎక్కువగా ఉందని తగ్గించాలని కమీషనర్ కు ప్రతిపాదించడం జరిగిందని,సాంఘిక శాస్త్ర సిలబస్ ఎక్కువగా ఉన్నమాట వాస్తవమేనని. సిలబస్ తగ్గించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు జి శ్రీనివాస్ రెడ్డి(చీరాల) శ్రీనివాస్ రెడ్డి,(కర్లపాలెం)ఫ్రాన్సిస్, నాగరాజు,తిరుపతి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా। ఎన్.టి.ఆర్. జిల్లా। గుంటూరు జిల్లా। పల్నాడు జిల్లా। బాపట్ల జిల్లా

# ప్రతి ఓటరును చేరుకోవడమే లక్ష్యం : ఎమ్మెల్యే కాగిత



బంటుమిల్లి, పెన్ పవర్ న్యూస్ ప్రతినిధి, మే 9 బంటుమిల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యాచరణ ప్రణాళికపై సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని మండల కన్వీనర్లు, కో–కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కూటమి ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానుందని తెలిపారు. ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీల పరిశీలన, డ్రాఫ్ట్ ఓటరు జాబితాల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఏలు ఎదుర్కొనే పరిస్థితులను వివరించి, ప్రతి ఓటరును చేరుకునేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి 20 నుంచి 25 ఏళ్లకోసారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపడతారని, ప్రస్తుతం 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జూలై 14వ తేదీలోపు రెండు దఫాలుగా ఓట్ల మ్యాపింగ్ జరుగుతుందని, అనంతరం జూలై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి కార్యకర్త ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఓటర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు.

# రూ.10 వేల సాయంతో బాధిత కుటుంబానికి భరోసా



పెడన, పెన్ పవర్ న్యూస్ ప్రతినిధి, మే 9 కాకర్లమూడి గ్రామానికి చెందిన ఉయ్యూరు సుబ్బారావు నివాసంలో జూన్ 8వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఆకస్మికంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని గృహోపకరణాలు, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమై కుటుంబానికి గణనీయమైన ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాకర్లమూడి గ్రామ సర్పంచ్ పరస నాగ కామేశ్వరరావు, ఉప సర్పంచ్ రావి కోటేశ్వరరావు, వీఆర్వో ఆంజనేయులు, గ్రామ పెద్దలు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తరఫున రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.అగ్నిప్రమాదంతో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించేందుకు సంబంధిత శాఖలకు నివేదిక పంపిస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. గ్రామస్థులు కూడా బాధిత కుటుంబానికి సంఘీభావం వ్యక్తం చేస్తూ అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల తక్షణ స్పందనపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నగర ప్రజల శారీరక, మానసిక ఉల్లాసం మరియు ఆరోగ్య రక్షణ కోసం యోగాంధ్ర 2026 కమిషనర్ కె.మయూర్ అశోక్





గుంటూరు, పెన్ పవర్, జూన్, 09, ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేశామని, ఇందులో భాగంగా యోగా రంగంలో నిపుణులైన మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఒక్కో సచివాలయంకు 17 మంది చొప్పున మొత్తం 3518 శిక్షకులకు (ట్రైనర్స్) ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన వారు సచివాలయాల పరిధిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ యోగాపై అవగాహన కల్పించడానికి 1849 కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. దీనితో పాటు నగరంలోని ప్రతి సచివాలయ పరిధిలోనూ ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను మరియు యువతను భాగస్వామ్యం చేస్తూ విభిన్నమైన పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేవలం యోగాసనాల పోటీలు మాత్రమే కాకుండా, యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పే విధంగా డ్రాయింగ్ (చిత్రలేఖనం), స్లోగన్స్ (నినాదాలు రాయడం), పాటల పోటీల్లో 912 మంది పాల్గొన్నారన్నారు. ఈ పోటీలతో పాటు 'యోగాంధ్ర' ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేయడానికి నగరవ్యాప్తంగా పౌరుల నమోదు (సిటిజన్ రిజిస్ట్రేషన్లు) ప్రక్రియను కూడా అత్యంత వేగంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గుంటూరు నగర ప్రజలు, మహిళలు, యువత మరియు విద్యార్థులు ఈ యోగాంధ్ర 2026' సచివాలయ స్థాయి పోటీలలో మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్లలో మరింత ఆసక్తితో, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. గుంటూరు నగరాన్ని ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఈ పోటీలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

# సంజన కు 20 వేలు ఆర్థిక సాయం అంద చేసిన బిఆర్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు.

క్రోసూరు పెన్ పవర్,జూన్ 9 క్రికెట్ లో మంచి పేరు గాంచిన సీనియర్ క్రీడాకారుడు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు గ్రామానికి చెందిన క్రోసూరు ప్రసాదు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. క్రోసూరు లోని వారి నివాసానికి వెళ్లి మృతి చెందిన ప్రసాద్ కుటుంబసభ్యులను క్రోసూరు చెందిన బీఆర్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు బండారు రాము,అన్నంగి శ్రీనివాస్,ఇమాంస లు పరామర్శించారు. అలాగే కుటుంబ ఆర్థిక ఇబ్బందులు,పిల్లలు చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో కుమార్తె సంజన క్రోసూరు మోడల్ స్కూల్ లో 10 వ తరగతిలో 600 మార్కులు గాను 581 మార్కులు తెచ్చుకోవడంతో చిన్నారిని ప్రోత్స హించాలని ఉద్దేశంతో స్థానిక బిఆర్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు,కెసిసి సీనియర్ క్రీడాకారులు 20 వేలు రూపాయలు వారికి ఆర్థిక సాయం అందచేశారు. చదువుల్లో బాగా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లల చదువు కోసం సహకరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తమ్మా భాస్కర్, చౌటశ్రీను, డాని,కరుణ, కోటి,శంకర్,సుబ్బు,వీరయ్య,ముత్యం శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ మీడియా ప్రచార కార్యక్రమం కేంద్ర వాణిజ్య డైరెక్టర్ లవ్ అగర్వాల్

విజయవాడ, పెన్ పవర్, జూన్, 09, కొత్తగా ప్రారంభించిన ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌పై దృష్టి సారించి, విశాఖపట్నంలోని జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) కార్యాలయం ఆధ్వర్యంలో ఈరోజు విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్ లో ఎగుమతిదారుల అవగాహన సదస్సు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశీ వాణిజ్య డైరెక్టర్ జనరల్ (డీజీఎఫ్‌టీ) లవ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో ఎగుమతిదారులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాలు, ఈసీజీసీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశ ఎగుమతుల వ్యవస్థను బలోపేతం చేయడం, అంతర్జాతీయ వాణిజ్య సౌలభ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై అవగాహన పెంచడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముఖ్య అతిథి డీజీఎఫ్‌టీ లవ్ అగర్వాల్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ కింద ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన ప్రాధాన్యతలను వివరించారు. ముఖ్యంగా, మార్చి 1, 2026 నుంచి మే 31, 2026 వరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా.. విశాఖపట్నం ప్రాంతీయ అథారిటీ ద్వారా పరిష్కరించిన ఎగుమతి బాధ్యత విముక్తి ధృవీకరణ పత్రం (ఈఓడీసీ) కేసుల పురోగతిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇలాంటి కేసులను వేగంగా పరిష్కరించడం వల్ల ఎగుమతిదారులు తమ బ్యాంక్ గ్యారంటీలను క్లియర్ చేసుకోవడానికి వీలైందని, తద్వారా వారి నగదు ప్రవాహం పెరిగిందని తెలిపారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ నుంచి మాత్రమే ఎగుమతిదారులకు దాదాపు రూ.419 కోట్ల మేర లభ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. దీనితో పాటు, జూన్ 1, 2026 న ప్రారంభమైన 'ఎగుమతి కేంద్రాలుగా జిల్లాలు' డ్రైవ్ గురించి కూడా సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది ప్రతి జిల్లా నుంచి నిర్దేశిత ఉత్పత్తుల ఎగుమతులను పెంచడం, వాటిని ఎగుమతి కేంద్రాలుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్న 90 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం. ఆంధ్రప్రదేశ్




నుండి అనంతపురం, చిత్తూరు, తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాలను ప్రాధాన్యత కలిగిన జిల్లాలుగా ఎంపిక చేశారు. ఈ చొరవ ద్వారా గుర్తించిన జిల్లా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ అనుసంధానాన్ని బలోపేతం చేయడం, స్థానిక ప్రత్యేక ఉత్పత్తుల గుర్తింపును పెంచడం ద్వారా క్షేత్రస్థాయి ఉత్పత్తిదారులకు, ఎమ్ఎస్ఎమ్ఈలకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. సదస్సులో భాగంగా జరిగిన పరస్పర చర్చా కార్యక్రమంలో ఎగుమతిదారులు, అధికారులు.. ఎగుమతి రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, ఆలోచనలను పంచుకున్నారు. ఎగుమతిదారులకు నిరంతరం మద్దతు ఇవ్వడానికి, ఎమ్ఎస్ఎమ్ఈల భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి, భారతదేశాన్ని అంతర్జాతీయ తయారీ, ఎగుమతుల కేంద్రంగా మార్చాలనే విజన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి డీజీఎఫ్‌టీ కట్టుబడి ఉందనే బలమైన నమ్మకంతో ఈ కార్యక్రమం ముగిసింది..

# నియోజకవర్గ ఆర్థికాభివృద్ధిలో ఆటోనగర్ కీలక పాత్ర పోషించాలి : ప్రత్తిపాటి

## 11 న మంత్రి చేతులమీదుగా ఆటోనగర్ ప్రారంభోత్సవం, కార్మికులకు పట్టాల పంపిణీ, నూతన షెడ్ల నిర్మాణానికి భూమిపూజ

చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 9 : చిలకలూరిపేట : నియోజకవర్గ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషించేలా స్థానిక ఆటోనగర్ ను తీర్చిదిద్దుతామని, రవాణా వ్యవస్థలో ప్రధాన భాగస్వాములైన కార్మికుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 11న పరిశ్రమల శాఖా మంత్రి టీ.జీ.భరత్ ఆటోనగర్ ను ప్రారంభించనున్నట్టు చెప్పారు. అదే విధంగా అర్హులైన కార్మికులకు తొలివిడత పట్టాల పంపిణీతో పాటు, నూతన షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయబోతున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. మంగళవారం స్థానిక ఆటోనగర్లో 11న జరిగే కార్యక్రమ ఏర్పాట్లను ప్రత్తిపాటి, స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. జరుగుతున్న అభివృద్ధి పనుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి, కార్మికులతో మాట్లాడి, ఆటోనగర్ అభివృద్ధిపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. విజయవాడ, హిందూపురం ఆటోనగర్ లకు ధీటుగా చిలకలూరిపేట ఆటోనగర్ అభివృద్ధి చెందాలి ఆటోనగర్ లో అర్హులకు మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించామని, ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తైన వారికి 11వ తేదీన (రేపు) పరిశ్రమల శాఖా మంత్రి టీ.జీ.భరత్ చేతులమీదుగా పట్టాలు పంపిణీ చేయబోతున్నట్టు



ప్రత్తిపాటి చెప్పారు. అదేవిధంగా నూతన షెడ్ల నిర్మాణానికి భూమిపూజ జరుగుతుందన్నారు. పట్టాలు పొందిన వారు విధిగా యూనిట్లు ప్రారంభించాలని, అవసరమైన ఆర్థిక సహాయం కోసం బ్యాంకుల్ని, ప్రభుత్వ విభాగాల్ని సంప్రదించాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. రవాణా వ్యవస్థకు కీలకమైన ఆటోనగర్ అభివృద్ధితో వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు. వాహనాల మరమ్మతులతో పాటు. చిన్న తరహా పరిశ్రమలు, గ్యారేజీలు, వర్క్ షాపులు ఏర్పడితే ఆటోనగర్ ప్రాంతం చిలకలూరిపేట మినీ ఇండస్ట్రియల్ హబ్ గా మారుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. విజయవాడ, హిందూపురం ఆటోనగర్లకు ధీటుగా చిలకలూరిపేట ఆటోనగర్ అభివృద్ధి చెందాలని, కార్మికులు నిబద్ధత, నిజాయితీతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఆటోనగర్ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని సాయి, బుజ్జి మేస్త్రి, కొండలు, సాంబశివరావు, తదితర నాయకులు, పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యానికి పునాది మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ





గుంటూరు, పెన్ పవర్, జూన్, 09, క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించి, ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అలవాటు పెరిగితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. తెనాలిలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, వైద్య సలహా శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. క్యాన్సర్ అంటే భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభ దశలో గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మనిషికి అత్యంత విలువైన సంపద అని పేర్కొన్న ఆమె, వ్యాధులు తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యలను సకాలంలో గుర్తించి చికిత్స పొందవచ్చని చెప్పారు. ప్రజల్లో ఉన్న భయాలు, అపోహలను తొలగించి ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన డాక్టర్ రాయపాటి శైలజ, మహిళల ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యానికి పునాది అని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కుటుంబ సభ్యులు కూడా వారికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'సంజీవని' కార్యక్రమాన్ని ఆమె ప్రస్తావించారు. ప్రాణాంతక వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలను అందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా పనిచేస్తోందన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 14 సంవత్సరాల లోపు సుమారు 2.71 లక్షల మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని చెప్పారు. వైద్యరంగంలో ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఏ ఆరోగ్య సమస్య తలెత్తినా అధైర్యపడకుండా వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య చైతన్యంతో ముందస్తు పరీక్షలు చేయించుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నన్నపనేని ఆంజనేయులు , శాఖమూరి ప్రసాద్ , ఈదర పూర్ణచంద్రరావు , సత్యనారాయణ , బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్య బృందం, స్వచ్ఛంద కార్యకర్తలను ఆమె అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





విజయవాడ, పెన్ పవర్, జూన్, 09, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు దోష రహిత ఓటర్ల జాబితా కీలకమని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు, సిబ్బంది ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం నగరంలోని డా. బీఆర్ అంబేద్కర్ కళావేదికలో సర్ ప్రక్రియపై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సర్ ప్రక్రియలోని అయిదు దశలు, ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) అందజేత, స్వీకరణ, ఫారాల డిజిటైజేషన్, పూర్తి షెడ్యూల్ తదితర వివరాలను వివరించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఈ నెల 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని.. ఆపై జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్‌వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని వివరించారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పారదర్శకతకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాల సహకారంతో ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ?బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయలని స్పష్టం చేశారు. ఈసీఐ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. సర్ చాలా కీలకమైన ప్రక్రియ అని, ఎన్నికల వ్యవస్థపై దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, ఏడు నియోజకవర్గాల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు...

# గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు --డాక్టర్ శృతి మౌనిక






అమృతలూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ (జూన్ 09) ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమము ప్రతినెల 9వ తేదీన అమర్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించుచున్నట్లు మండల వైద్యాధికారిణి డాక్టర్ పాలడుగు శృతి మౌనిక పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామంలలోని గర్భిణీస్త్రీలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమము ప్రారంభించి ఈరోజుకు పది సంవత్సరములు పూర్తి అయినందుకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలందరూ యోగాసనాలు నేర్చుకొని ఆరోగ్యవంతంగా జీవించాలన్నారు. యోగాసనాల అభ్యసన కార్యక్రమము యం.యల్ హెచ్.పి.ఎం.శిరీష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్లు దీనికి అందరూ సహకరించాలన్నారు. 14-15 సంవత్సరాలలోపు బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్.పి. వి.వ్యాక్సిన్ వేస్తున్నట్లు,ఈ వయస్సు వారు అందరూ ఈ వ్యాక్సిన్ ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ పాలడుగు శృతి మౌనిక,పిహెచ్ఎన్ సిహెచ్ శివ సామ్రాజ్యం,ఆరోగ్య విస్తరణాధికారి కొల్లి శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ పుట్టగుంట శ్రీనివాసరావు,ఎంఎల్ హెచ్.పి. ఎం శిరీష హెల్త్ అసిస్టెంట్ మేకా శంకరప్రసాద్,జి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు అవగాహన సదస్సు

భట్టిప్రోలు, పెన్ పవర్ (జూన్09) భట్టిప్రోలు మండలం పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పల్లికోన సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు నవ చేతన్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సూపర్వైజర్ సిహెచ్ రజిని,డాక్టర్ పవన్ చైతన్య లు మాట్లాడుతూ ప్రారంభ దశలో వైకల్యాలను గుర్తించడం ద్వారా తగిన వైద్య సేవలను అందించడానికి మరియు బాల్య ఆరంభ అభివృద్ధి స్క్రీనింగ్ పై రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. తొలి వెయ్యి రోజులు పిల్లల భవిష్యత్తును నిర్ణయించే స్వర్ణ అవకాశమన్నారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహించిన అర్బన్ ఎస్ఐ హజరత్తయ్య



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 9 : చిలకలూరిపేట : పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద అర్బన్ ఎస్ఐ హజరత్తయ్య వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అర్బన్ సీఐ రమేష్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, సరైన పత్రాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు.

# జూన్ 16న మెగా జాబ్ మేళా

## నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 9 : చిలకలూరిపేట : చిలకలూరిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 16వ తేదీ మంగళవారం ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ప్రత్తిపాటి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మార్గదర్శకత్వంలో ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ఈ భారీ ఉద్యోగ మేళా నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం వేలాది మంది యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, పదో తరగతి పాస్ ఆర్ ఫెయిల్, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కెరీర్‌కు మంచి ప్రారంభం ఇవ్వాలని కోరారు. ఈ మెగా జాబ్ మేళాలో దేశంలోని ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. జోయాలుక్కాస్, డీమార్ట్, రిలయన్స్ జియో, టాటా క్యాపిటల్, కియా, ఐసుజు, ఎస్‌బీఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, క్వెస్, మహీంద్రా సీఐఈ, ఎంఆర్‌ఎఫ్‌తో పాటు 50కు పైగా ప్రముఖ కంపెనీలు నియామక ప్రక్రియలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. వివిధ రంగాలకు చెందిన 2,000కు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో పాటు మిషన్ ఆపరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సేల్స్, మార్కెటింగ్, టెక్నికల్, మాన్యుఫ్యాక్చరింగ్ తదితర విభాగాల్లో కూడా విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న



యువతీ, యువకులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ ( నైపుణ్యం.ఏపీ.జీఓవి.ఐఎన్ ) లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఒకవేళ ముందస్తు నమోదు చేసుకోని అభ్యర్థులు జూన్ 16న ప్రత్తిపాటి గార్డెన్స్ వద్ద ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటర్లలో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గ యువత కోసం ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్న ప్రత్తిపాటి శరత్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్, యువత ఉపాధి కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. మెగా జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 7779858789, 7842747682, 9848793357, 7702921219 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తహసిల్దార్ పిలుపునిచ్చారు.

# పేటలో వామపక్షాల రాస్తారోకో

## నిత్యావసరాలు, ఇంధన ధరలు తగ్గించాలని డిమాండ్

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 9 : చిలకలూరిపేట : పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం చిలకలూరిపేట పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోని ఎన్.ఆర్.టి. సెంటర్ వద్ద జాతీయ రహదారిపై వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన తెలిపారు. పెరుగుతున్న ధరల కారణంగా సామాన్య ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిత్యావసర సరుకులు, వంటగ్యాస్, ఇంధన ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో




ప్రజల జీవన వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. ధరల నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజలపై అదనపు భారం మోపే విధానాలను విరమించుకొని, అవసరమైన వస్తువుల ధరలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను రహదారి నుంచి తొలగించడంతో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు విశిష్ట సేవలు అందించిన ఇన్స్పెక్టర్లకు సన్మానం

విజయవాడ , పెన్ పవర్,జూన్, 09, పవిత్ర హజ్ యాత్ర సందర్భంగా యాత్రికులకు విశిష్ట సేవలు అందించిన హజ్ ఇన్స్పెక్టర్లు రబ్బానీ, ఉస్మాన్ భాషలను ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఘనంగా సన్మానించింది. విజయవాడ హజ్ కమిటీ కార్యాలయంలో జరిగిన అభినందన సభ లో కమిటీ చైర్మన్ హసన్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు రాష్ట్ర హజ్ కమిటీ ఈవో గౌస్ పీరా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హసన్ భాష మాట్లాడుతూ, కేంద్ర హజ్ కమిటీ పారదర్శక విధానంలో ఎంపిక చేసిన రబ్బానీ, ఉస్మాన్ భాషలు మక్కా, మదీనాల్లో హజ్ యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యుత్తమ సేవలు అందించారని కొనియాడారు. విజయవాడ, రాజమండ్రి ప్రాంతాలకు చెందిన ఈ ఇద్దరు ఇన్స్పెక్టర్లు యాత్రికుల సంక్షేమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, వారికి అందుతున్న సౌకర్యాలపై ప్రతిరోజూ ఆరా తీసేవారని తెలిపారు. యాత్రికుల సేవలపై స్వయంగా వీడియో కాల్స్ ద్వారా సమీక్ష నిర్వహించామని, హజ్ యాత్ర ముగించుకుని వచ్చిన పలువురు యాత్రికులు కూడా వారి సేవలను ప్రశంసించారని చెప్పారు. దేవుని సన్నిధిలో సేవ చేయడం గొప్ప అదృష్టమని, ఆ బాధ్యతను వారు సమర్థవంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మద్దతుతో హజ్ యాత్ర విజయవంతంగా సాగిందని ఆయన చెప్పారు. ఈవో గౌస్ పీరా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో రాత పరీక్షలు, సేవా దృక్పథం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని



ఇన్స్పెక్టర్లను ఎంపిక చేసిందన్నారు. హజ్ యాత్ర సందర్భంగా సుమారు 40 రోజులపాటు యాత్రికులను కంటికి రెప్పలా కాపాడుతూ సేవలందించారని తెలిపారు. అనంతరం చైర్మన్ హసన్ భాష, ఈవో గౌస్ పీరా కలిసి రబ్బానీ, ఉస్మాన్ భాషలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సన్మానానికి స్పందించిన రబ్బానీ, ఉస్మాన్ భాష మాట్లాడుతూ, హజ్ యాత్రికులకు సేవ చేసే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. తమపై నమ్మకం ఉంచి హజ్ సేవలకు ఎంపిక చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత ప్రతి శాఖ పై ఉంది

బాపట్ల:( పెన్ పవర్): జూన్ 09 బాపట్ల జిల్లాలో ప్రభుత్వ భూములను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి శాఖ పై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో వక్ఫ్ బోర్డు, దేవాదాయ శాఖ, ఇరిగేషన్ శాఖ భూముల పరిరక్షణ పై కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వారి అధ్యక్షతన నిర్వహించారు. వక్ఫ్ బోర్డు సంబంధించి బాపట్ల జిల్లాలో చీరాల రెవెన్యూ డివిజన్ నందు 107.39 ఎకరాలు, బాపట్ల రెవెన్యూ డివిజన్ నందు 304.91 ఎకరాలు మరియు రేపల్లె రెవెన్యూ డివిజన్ నందు 88.22 ఎకరాలు మొత్తం 500.52 ఎకరాల భూమి ఉందని, అందులో 203.49 ఎకరాల భూమి ఆక్రమణలో ఉందని నివేదికల మేరకు తెలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆక్రమణలో ఉన్న భూమిని వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన రెవెన్యూ అధికారులకు సూచించారు. వక్ఫ్ బోర్డు ఆధీనంలో గల భూముల నుండి వచ్చే డబ్బును ఏ విధంగా ఖర్చు పెడుతున్నారో మొదలగు వివరాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వక్ఫ్ బోర్డు అధికారులను ప్రశ్నించారు. మిగులు భూమి నుండి ఆదాయ వనరులు ఏ విధంగా పెంపొందించుకోవాలో ఆ దిశగా ఆలోచించాలని ఆయన చెప్పారు. రీ సర్వే జరిగే గ్రామాలలో వక్ఫ్ బోర్డు అధికారులు అందుబాటులో ఉండి వాటిని సర్వే చేయించుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలోని దేవాదాయ శాఖ పరిధిలోని భూముల వివరాలు పై జిల్లా




కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆరా తీశారు. ఆక్రమణలో ఉన్న భూములను వెంటనే తొలగించాలని ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న భూముల నుండి ఆదాయాన్ని ఏ విధంగా పెంపొందించాలో సమాలోచన చేయాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్ల జిల్లాలో ఆక్రమణలో ఉన్న వాటర్ బాడీస్ యొక్క వివరాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆరా తీశారు. బాపట్ల మండలంలో 262. 075 ఎకరాలు, 383.042 ఎకరాలు, రేపల్లె డివిజన్లో 269.684 ఎకరాలు మొత్తం 404 భూములలో 914.801 ఎకరాలు వాటర్ బాడీస్ కు సంబంధించిన భూమి ఆక్రమణలో ఉందని, అదేవిధంగా నాన్ వాటర్ బాడీ క్రింద జిల్లాలో 380 భూములలో 422.267 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని ఈ ఆక్రములను వెంటనే తొలగించాలని, ఈ ఆక్రమంలో ఏమైనా కట్టడాలు ఉన్నాయెడల వాటిని సామరస్యంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. వక్ఫ్ బోర్డు, దేవాదాయ శాఖ, ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన భూముల చుట్టూ పచ్చదనం వెల్లువించే విధంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ భూముల వివరాలను స్వర్ణ బాపట్ల యాప్ లో నమోదు చేయాలని, భూమి అనేది ఒక పెద్ద సంపదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అన్ని మండల తాసిల్దార్లు వారి పరిధిలోని భూముల జాబితా తయారు చేసి, ఆ భూములు ఎవరికి లీజుకి ఇచ్చారు, వాటి నుండి ఎంత ఆదాయం వస్తుంది, మిగిలిన భూమి నీ ఉపయోగించుకొని ఏ విధంగా ఆదాయం సంపాదించాలో ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గంగాధర్ గౌడ్, గుంటూరు మరియు బాపట్ల జిల్లాలకు సంబంధించి వక్ఫ్ బోర్డు ఆడిట్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజా మస్తాన్, దేవాదాయ శాఖ సహాయ సంచాలకులు నాగయ్య, ఇరిగేషన్ డి ఈ జాకీర్ అహ్మద్, బాపట్ల, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు,మండల తాసిల్దార్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల పనితీరు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి






బాపట్ల :( పెన్ పవర్) జూన్09 బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా సహకార సంఘాల అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వారి అధ్యక్షతన నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నిర్వహించే పనులను 100% కంప్యూటరీకరణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. అందులో సిబ్బంది జీతాలు, ఆదాయాలు, ఖర్చులు మొదలగు వివరాలను నమోదు చేయాలన్నారు. గుంటూరు మరియు ప్రకాశం జిల్లాల బీసీసీబీలకు లేఖలు రాసి ఒక అధికారిని బాపట్ల జిల్లాలో నియామకంకు చర్యలు తీసుకోవాలని సహకార సంఘ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పి ఎ సి ఎస్ లలో యూరియా పక్కదారి పట్టకుండా పరిష్టమైన చర్యలు తీసుకోవాలని, అటువంటి చర్యలు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ జెడిని ఆదేశించారు. డిసిసిబి మెంబర్లు పిఎసిఎస్లను తనిఖీ చేయాలన్నారు. సహకార సంఘాలను అభివృద్ధి పథంలో నడపడానికి భారత ప్రధానమంత్రి ఒక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. పిఎసిఎస్ ల ద్వారా జిల్లాలో నిర్వహించే ఎంపీ ఎఫ్ సి గోడౌన్స్, పెట్రోల్ బంక్, కామన్ సర్వీస్ సెంటర్స్, జనరిక్ మందుల దుకాణాలు, పురుగుమందు వ్యాపారాలు, వరి కొనుగోలు మొదలగు వాటిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సుదీర్ఘంగా చర్చించారు. సహకార సంఘాల ద్వారా నిర్వహించే వివిధ పనుల నుండి జిల్లాకు ఆదాయ వనరులు వచ్చే విధంగా పనులు చేయాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. పెట్రోల్ బంకుల వలన వచ్చే ఆదాయాన్ని ఏ విధంగా ఖర్చు చేస్తున్నారో మొదలు వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. మంజూరు కాబడిన ఐదు జెనరిక్ మందుల దుకాణాలలో మూడు మాత్రమే నిర్వహిస్తున్నందుకు గల కారణాలపై ఆయన ఆరా తీశారు. వ్యవసాయానికి ఉపయోగపడే పురుగుమందులను ఇకపై రైతు సేవా కేంద్రంలో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (గాజూ) సభ్యులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, డిజిటల్ సేవలను మరింత విస్తరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. రైతులకు సకాలంలో పంట రుణాలు అందించేందుకు బ్యాంకులు మరియు సహకార సంఘాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పంటల కొనుగోలు, నిల్వ మరియు మార్కెటింగ్ అంశాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘ అధికారి కే ఎలమందరావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ రవికుమార్, వ్యవసాయ శాఖ జెడి శ్రీలక్ష్మి, మార్కెటింగ్ ఎడి రమేష్ బాబు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో యోగా ఒక భాగం చేసుకోవాలి,

## యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పొందవచ్చును

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,

బాపట్ల,(పెన్ పవర్ )జూన్ 09 : ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవన విధానంలో సానుకూల మార్పులు వస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నగర వనం నందు డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ, నోడల్ ఆఫీసర్ చంద్ర శేఖర్,డి ఎఫ్ ఓ.రవి శంకర్ లతో కలసి యోగా గురువు చిత్ర పటానికి పూలమాలలు వేసి యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు

రోజు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవన విధానంలో సానుకూల మార్పులు వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయుష్ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నగర వనం నందు మంచి వాతావరణం లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఎక్కువ మంది యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడి, ఆందోళనలు





అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా పట్ల అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. భారతదేశం యోగాను ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపదని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించగా, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నగర వనం నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది. ఈకార్యక్రమంలో డి పి ఓ.యల్.ప్రభాకర్ రావు, డిఆర్డీఏ,డ్వామా, మెప్మా, గృహ నిర్మాణ సంస్థ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ,ల పి డి లు బి.సింగయ్య,విజయలక్ష్మి,ఆనంద సత్యపాల్,వెంకటేశ్వరరావు, రాధమాదవి,డి సి హెచ్ ఎస్.డాక్టర్ పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైయస్సార్సీపి నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





కావలి పెన్ పవర్,జూన్ 9 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలిలో కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు అందరూ కలిసి కావలి వన్ టౌన్ లోని ఎస్ఐ కి ఇటీవల పరిణామాలపై ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ ఫిర్యాదు లో ఇటీవలి కాలంలో కొందరు కూటమి రాజకీయ నాయకులు దురుద్దేశపూర్వకంగా కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని అసభ్యంగా దుర్భాషలాడడం, వారి యొక్క వ్యక్తిగత ప్రతిష్టను భంగపరచడం సదుద్దేశం కాదని , అలాంటి వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని మరలా మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల జడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు కావలి వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి కనమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, కుందుర్తి కామయ్య, గుడ్లూరు మాల్యాద్రి, పుల్లయ్య, కుందుర్తి శ్రీనివాసులు, పర్సు మాల్యాద్రి, అఖిల గుంట మాల్యాద్రి, ఆర్కే కృష్ణారెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ ను ఆదా చేసిన నాయకుడు మోదీ -- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి.



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,జూన్ 9. నరేంద్ర మోదీ నాయకత్వంలోనే భారత దేశం విద్యుత్ కొరత నుంచి విద్యుత్ మిగులు దేశంగా ఎదిగిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఇంధన శాఖల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. తిరుపతి నగరంలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ....విశ్వాసానికి, అభివృద్ధికి, జనకల్యాణానికి 12 సంవత్సరాలు" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించారు. 2014కు ముందు దేశంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 123 గిగావాట్లు ఉన్న సమయంలో ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాలు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడ్డాయని, అయితే మోదీ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది మే 23న నమోదైన 280 గిగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ప్రస్తుతం దేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 538 గిగావాట్లకు చేరుకోగా, అందులో 33 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచే వస్తోందని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 290 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో భారత్ అమెరికాను అధిగమించిందని, సౌరశక్తి మరియు పవనశక్తి రంగాల్లో ప్రపంచంలో వరుసగా మూడో, నాలుగో స్థానాల్లో నిలిచిందని పేర్కొన్నారు.

గత 12 సంవత్సరాల్లో ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందిందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా భారీ పెట్టుబడులు, యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. గత 11 సంవత్సరాల్లో 60 వేల కిలోమీటర్లకు పైగా కొత్త రహదారులు, హైస్పీడ్ కారిడార్లు నిర్మించామని వెల్లడించారు. సెమీకాన్ ఇండియా కార్యక్రమం ద్వారా రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, ఎలక్ట్రానిక్స్ తయారీ 28 రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ ఎగుమతులు 163 రెట్లు వృద్ధి చెంది దేశ ఎగుమతుల్లో కొత్త రికార్డులు సృష్టించాయని వివరించారు. మోదీ ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరేలా పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు అధ్యయనాల ప్రకారం దేశంలో బహుముఖ పేదరికం 2013-14లో 29.17 శాతం ఉండగా, ప్రస్తుతం 11.28 శాతానికి తగ్గిందన్నారు. ఫలితంగా 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో ప్రతి రాష్ట్ర అభివృద్ధి కీలకమని కేంద్ర ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ ప్లాంట్, దక్షిణ తీర రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులకు కేంద్రం గణనీయమైన సహాయం అందించిందని చెప్పారు.

ముందుగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రచురించిన ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వ 12 సంవత్సరాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పుస్తకాలను కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అంతకుముందు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు సంతాపం ప్రకటించిన కేంద్ర మంత్రి, బాధిత కుటుంబాలకు మరియు గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి

అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు శ్రీ పీవీఎన్ మాధవ్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బి జె పి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కూటమి ప్రభుత్వం




పలమనేరు,పెన్ పవర్, జూన్ 09: ఆంధ్రరాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి కూటమి ప్రభుత్వం నెట్టిందని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ మండిపడ్డారు.మంగళవారం చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్ల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం వైస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమం ముఖ్య నాయకులు, మేధావులు;లు,విద్యావంతులతో నిర్వహించారు. ముందుగా నల్లబెలూన్లు ఎగరవేసి తదుపరి ఫోటో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడంతో పాటు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందన్నారు. రైతులకు అండగా ఉంటామని చెప్పి అప్పుల ఊబిలోకి నెట్టారు,యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను నిరాశపరిచారు.మహిళలకు ఆర్థిక భరోసా, పేదలకు సంక్షేమం, నిరుద్యోగ భృతి, సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రైతుల పక్షాన పోరాడేందుకు వైస్సార్సీపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన సమయంలో తీర్పు చెబుతారని అన్నారు. అలాగే రానున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.పార్టీ పట్ల విధేయత,బాధ్యతతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు,గౌరవం ఉంటుందని ఆయన తెలిపారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను నాయకులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డెప్ప, నాయకులు రెడ్డప్ప, కృష్ణమూర్తిరెడ్డి,బాలాజీ నాయుడు,చెంగారెడ్డి, మురళికృష,శ్రీనివాసులురెడ్డి,చంద్రప్ప,గంగవరం అధ్యక్ష,కార్య దర్శులు భాస్కర్ రెడ్డి,మంజునాథరెడ్డి,యువనాయకులు అశ్వర్థ్ రెడ్డి,రెడ్డిప్రసాద్ అనుబంధ విభాగాల ప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు,మండల అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై సమరశంఖం.

## --రెండేళ్ల అరాచక పాలనపై వైఎస్సార్‌సీపీ పోరాటాలకు శ్రీకారం.
## -- గ్రామస్థాయిలో ప్రజలకు వివరిస్తాం.
## --ప్రజా వ్యతిరేక పాలనను నిలదీస్తాం.
## --చెవిరెడ్డి మోహిత్ రెడ్డి




తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జూన్ 9. చంద్రగిరి నియోజకవర్గం నుంచి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనపై వైఎస్సార్‌సీపీ సమరభేరి మోగించింది. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట నిర్వహించిన ఇండోర్ మీటింగ్, ఫోటో ఎగ్జిబిషన్ రాజకీయంగా వేడిని రగిలించింది. ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేరని హామీలు, స్థానికంగా ఎమ్మెల్యే నానీ చేస్తున్న అక్రమాలు, అరాచకాలపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. రెండేళ్ల పాలనలో అభివృద్ధి కనిపించకపోయినా, దాడులు, బెదిరింపులు, భూ ఆక్రమణలు, సహజన వనరుల దోపిడీ మాత్రం పెరిగిపోయాయని ఆరోపించారు.

"హామీలతో అధికారంలోకి వచ్చి... ప్రజలకు వెన్నుపోటు"

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వాటి గురించి మాట్లాడలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక ప్రతిపక్షాలపై దాడులు, డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రతి నిత్యం జగన్నామ స్మరణ చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, యువతకు ఉద్యోగాలు లేవని, మహిళలకు హామీ ఇచ్చిన ఆర్థిక సాయం అందడం లేదని, అర్హులైన వేలాది మంది నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ఆరోపించారు.

"చంద్రగిరిని అక్రమాల అడ్డాగా మార్చారు"

చంద్రగిరి నియోజకవర్గంలో గత రెండేళ్లుగా భూ ఆక్రమణలు, ఇసుక--మట్టి దోపిడీ, ప్రకృతి వనరుల దుర్వినియోగం, మద్యం--గంజాయి మాఫియాల ఆగడాలు పెరిగిపోయాయని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆరోపించారు. వీటిపై ఇప్పటివరకు ఆధారాలతో ప్రజల ముందు అనేక విషయాలు ఉంచామని, ఇకపై ప్రత్యక్ష ప్రజా ఉద్యమాలతో ముందుకెళ్తామని ప్రకటించారు.

ఫోటో ఎగ్జిబిషన్‌లో అరాచకాల బహిర్గతం

నియోజకవర్గంలో చోటుచేసుకున్న వివిధ ఘటనలు, దాడులు, ఆక్రమణలు, అక్రమాల ఫోటోలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అక్కడ ప్రదర్శించిన చిత్రాలను పరిశీలించిన నాయకులు, కార్యకర్తలు కూటమి పాలనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"అధికారంలో లేకున్నా ప్రజల మధ్యే"

వైఎస్సార్‌సీపీ అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన పోరాటం ఆగదని, కార్యకర్తలపై ఎక్కడ అన్యాయం జరిగినా పార్టీ అండగా ఉంటుందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్తామని ప్రకటించారు. నల్లబెలూన్లతో నిరసన వ్యక్తం చేస్తూ చంద్రగిరి నుంచి ప్రభుత్వం ప్రజలకు చేసే మోసాలపై యుద్ధానికి సిద్ధంగా వున్నట్టు స్పష్టం చేశారు.

# వీఆర్వో ఆత్మహత్యకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

గిద్దలూరు : పెన్ పవర్,జూన్ 9 కర్నూలు జిల్లాలో పని ఒత్తిడి తాళలేక గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత విచారకరమని, ఆయన మృతికి కారణమైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మార్కాపురం జిల్లా అధ్యక్షుడు వై.పి. రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం వెలుపల వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మృతి చెందిన హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఈ సందర్భంగా ఉద్యోగులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసనను ఉద్దేశించి వై.పి. రంగయ్య మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగులపై పని ఒత్తిడి రోజురోజుకూ మితిమీరిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# గర్భిణి స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ







బుచ్చిరెడ్డి పాలెం పెన్ పవర్ జూన్ 9. బుచ్చిరెడ్డి పాళెంపట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దాతల సహకారంతో గర్భిణీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి పద్మజ, టీడీపీ నేత దొడ్ల కోదండరామిరెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ ప్రసాద్, టీడీపీ నాయకులు సుభహాని పాల్గొని గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. గర్భిణీలందరూ పోషకాలతో కూడిన ఆహారం తిని ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# నిరసన వ్యక్తం చేసిన వీఆర్వోలు

## బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన వీఆర్వోలు




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూన్ 9. అధికారుల పని ఒత్తిడితో కర్నూలు జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న వీఆర్వో కు న్యాయం చేయాలని డిమాండ్ తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేసిన విఆర్వోలు అధికారుల పని ఒత్తిడితో కర్నూలు జిల్లాలో విఆర్వో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం బాధిత విఆర్ఓ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు తాము పోరాడుతాం విఆర్ఓల పై పని ఒత్తిడి తగ్గించాలి ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఖాజా మస్తాన్, ప్రశాంతి, యాదగిరి, మనోజ్, జై కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూన్ 9. చాగణం లలితమ్మ, భాస్కరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ అంబేద్కర్ భవన్లో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సీఈవో పి.సీతారామ నాయుడు మాట్లాడుతూ 182 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని, అవసరమైన 52 మందికి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. 40 మందికి ఉచితంగా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రం వారిని తీసుకెళ్లి రేపు కంటికి ఆపరేషన్ నిర్వహించి రేపు సాయంత్రం ఉచిత బస్సులో వారి ఇళ్లకు చేరుస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాలతో పాటు, గ్రామాలలో రక్త పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని, పెనుబల్లిలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి రిపోర్టులు వారికి అందజేశామని పేర్కొన్నారు. పేద ప్రజలు ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవారత్న గండికోట సుధీర్ కుమార్, అరవింద కంటి ఆసుపత్రి సిబ్బంది,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# ఫకీరు వేషంలోని మోసాగాన్ని పోలీసులకు అప్పగింత



పలమనేరు,పెన్ పవర్,జూన్ 09: ఫకీరు వేషం వేసుకొని దౌర్జన్యంగా డబ్బులు అడుగుతున్న వ్యక్తిని స్థానికులు గమనించి పలమనేరు పోలీసులకు అప్పగించారు.మంగళవారం దండపల్లి రోడ్డు షాదీ మహల్ దగ్గర మగవారు లేని ఇంటి దగ్గరకు వెళ్లి ఫకీర్ వేషంలో ఉన్న వ్యక్తి ఇంటిదగ్గర ఉన్న ఆడవారిని డబ్బులు అడుగుతుంటే అయ్యో పాపం అంటూ వాళ్లు యాభైయో వందో ఇస్తే తీసుకోకుండా మీ ఇంట్లోచెడు ఉంది, దాన్ని తీసేస్తాను మీరు కష్టాల్లో ఉన్నారు, అంటూ మాయ మాటలు చెప్పి ఒకరి ఇంట్లో 1500 మరొకరి ఇంట్లో 1300 మరొకరింట్లో 500 తీసుకొని వెళుతుంటే దాన్ని స్థానికులు గమనించి ఎవరు అతను ఏమిని విచారించగా ముస్లిం పేరు చెప్పాడట మీది ఏ ఊరు అని అడిగితే మాది బళ్లారి అని చెప్పాడట ఆధార్ కార్డు తీసుకొని చూస్తే కరణ్ అని పేరు ఉంది.దీంతో స్థానికులు ఇతన్ని బంధించి పలమనేరు పోలీసులకు అప్పగించారు.ఈసందర్భంగా సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కొంతమంది వ్యక్తులు వచ్చి మీఇంటి దగ్గర మీ రోగాలు బాగు చేస్తామని మీకు సంపద లేకపోతే సంపద సృష్టిస్తామని పూజలు చేస్తామని ఇటువంటి మాయమాటలు ఎవరైనా చెప్తే వాళ్ళ మాట నమ్మకండి, వాళ్లకు డబ్బులు ఇవ్వకండి ఒకవేళ దురుసుగా ప్రవర్తిస్తే పోలీసుల్ని ఆశ్రయించాలని ఆయన తెలిపారు.

# మహిళ అనుమానాస్పద మృతి.



తిరుపతి క్రైమ్ బ్యూరో,పెన్ పవర్,జూన్ 9. పాకాల మండలంలోని కుక్కల పల్లెలో ఓ మహిళ మృతి చెందడంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు పాకాల పోలీసులు. పాకాల సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.... పాకాల మండలం దామలచెరువు పంచాయితీ లోని కుక్కల పల్లెలో నివాసముంటున్న మునిలత ఉదయకుమార్ దంపతులకు ఓ కుమారుడు సంతానం. అయితే వివాహమైనప్పటినుండి మునిలత భర్త ఉదయకుమార్,పినతల్లి బుజ్జమ్మ, అక్క ఉష,చిన్నాన్న చంద్రబాబు వరకట్నం వేధింపుల వల్లే ఆత్మహత్య కు కారణమని. మునిలత తండ్రి శంకరయ్య ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా ఉరివేసుకుని చనిపోయిందంటూ బాధితురాలు తండ్రికి అల్లుడు ఉదయకుమార్ సమాచారాన్ని చేరవేశారు. కూతురు మృతదేహం వద్దకు చేరుకున్న శంకరయ్య బోరున విలపించాడు. మృతురాలు ఒంటిపై గాయాలు ఉన్నట్లు గుర్తించిన తండ్రి అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు.

# మేకపాటి ఫ్యామిలీలో ఆస్తులు వార్

**నెల్లూరు జూన్ 9, పెన్ పవర్:**
నెల్లూరు జిల్లాకు చెందిన పొలిటికల్ ఫ్యామిలీ మేకపాటి కుటుంబంలో ఆస్తుల రచ్చ రోడ్డుకెక్కింది. ఈ కుటుంబం నుంచి పలువురు నాయకులు రాజకీయాల్లో ఉన్నారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆయన సోదరులు.. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలతోపాటు.. మేకపాటి విక్రమ్ రెడ్డి(రాజమోహన్‌రెడ్డి కుమారుడు) ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన మేకపాటి గౌతం రెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే. దాదాపు 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న ఈ కుటుంబానికి నెల్లూరులో మంచి పేరుందిమేకపాటి రాజమోహన్‌రెడ్డి నెల్లూరు ఎంపీగా పలుమార్లు విజయం దక్కించుకున్నారు. ఇక, మేకపాటి చంద్రశేఖరరెడ్డి కూడా ఉదయగిరి నియోజకవర్గం నుంచి పలుమార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం రాజగోపాల్‌రెడ్డి మాత్రం వైసీపీ తరఫున ఉదయగిరి నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్‌గా ఉన్నారు. అయితే.. ఇప్పటి వరకు వీరి కుటుంబ ఆస్తులపై వివాదాలు చెలరేగిన దాఖలాలు లేవు. కానీ, తొలిసారి మేకపాటి చంద్రశేఖరరెడ్డి మీడియా సమావేశం పెట్టి మరీ.. కుటుంబ ఆస్తుల వివాదాలపై మాట్లాడారు.తనకు రెండు పెళ్లిళ్లు జరిగాయని.. ఈ నెపాన్నిచూపించి.. తన సోదరులు రాజమోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఆస్తులను పంచడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం చంద్రశేఖరరెడ్డి వయసు 63 ఏళ్లు. అయితే.. ఆయన ఆస్తుల వివాదంతో రోడ్డెక్కడం అందరినీ విస్మయానికి గురి చేసింది. తన సోదరుడు రాజమోహన్‌రెడ్డి తనకు ఆస్తులు పంచడం లేదని.. రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని.. ఈ విషయాన్ని పదే పదే చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. మేకపాటి కుటుంబం స్వతంత్రంగా వ్యవహరించడం లేదని జగన్ చెప్పినట్టు ఆడుతున్నారని ఆయన విమర్శించారు.వైసీపీని వీడి.. టీడీపీలో చేరినందుకే.. తనకు ఆస్తులు పంచకుండా జగన్ తెరచాటున అడ్డు పడుతున్నారని చ
ంద్రశేఖరరెడ్డి దుయ్యబట్టారు. చెల్లికి, తల్లికి కూడా ఆస్తులు పంచని వాడు.. వారిని ఇంటి నుంచి వెళ్లగొట్టిన వాడు చెబితే.. రాజమోహన్‌రెడ్డి ఎలా వింటున్నారని ప్రశ్నించారు.ఉమ్మడి ఆస్తిలో తనకు రూపాయిపంచినట్టు చెప్పినా.. తను ఏమీ అడగబోనన్నారు. దీనిపై బహిరంగ చర్చకు కూడా తాను సిద్ధమేనని అన్నారు. జగన్ కారణంగానే వైసీపీ నాశనం అయిందని, ఇంకా అవుతుందని చెప్పారు. సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నేతృత్వంలోని కూటమి మళ్లీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యానించారు.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## కాసులు కురిపిస్తున్న కందులు...

**కర్నూలు, జూన్ 9, పెన్ పవర్:** నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.. రైతులు ఖరీఫ్ సాగు కోసం సిద్ధమయ్యారు. ఈ ఏడాది రాయలసీమ రైతులు ఎక్కువశాతం కందిని సాగు చేయాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధిక విస్తీర్ణంలో వేరుశెనగ సాగు కోసం విత్తనాల పంపిణీకి సిద్ధమైంది. వేరుశెనగ మొత్తం 2.20 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ లక్ష్యం పెట్టుకున్నారు. రాష్ట్రంలో కంది విత్తనాలను 6,172 క్వింటాళు రాయితీపై అందిస్తోంది.. ఈ విత్తనాలు లక్ష ఎకరాల వరకు సరిపోతుందని అంచనా వేస్తున్నారు. కంది విత్తనాలు కిట్స్ రూపంలో ఇస్తే మరో 50వేల ఎకరాలకు అదనంగా సరిపోతాయి. రాయలసీమలో పదేళ్ల క్రితం 2.75 లక్షల ఎకరాలున్న కంది సాగు.. 2025లో 5.59 లక్షల ఎకరాలకు పెరిగింది. వేరుశెనగ విషయానికి వస్తే పదేళ్ల క్రితం 22.58 లక్షల ఎకరాలు ఉంటే.. 2025లో 5 లక్షల ఎకరాలకు పడిపోవడం గమనార్హం.వాస్తవానికి రాయలసీమలో వేరుశెనగను అధికంగా సాగు చేస్తుంటారు. ఏకంగా 20 లక్షల ఎకరాల్లో సాగుచేసేవారు.. కానీ ఆ తర్వాత క్రమంగా సాగు తగ్గుతూ వచ్చింది. వేరుశెనగ సాగు చేయాలంటే పెట్టుబడి రైతులకు భారంగా మారింది. దీనికి తోడు ప్రతికూల వాతావరణ పరిస్థితులు, గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు వేరశెనగ సాగుపై ఆసక్తిగా ఉండటం లేదు. గతేడాది కేవలం 5 లక్షల ఎకరాలకు పరిమితమైందంటే పరిస్థితిన అర్థం చేసుకోవచ్చు. వేరుశెనగ వర్షాధారంగా సాగు చేస్తే రైతుకు ఎకరాకు రూ.35 వేల వరకు ఖర్చవుతోంది. దిగుబడి 2.50 క్వింటాళ్ల నుంచి 4 క్వింటాళ్ల వరకు ఉంటోందని చెబుతున్నారు. వర్షాలు పెరిగినా, అసలు వర్షాలు లేకపోయినా దిగుబడి సరిగా ఉండటం లేదు.. తెగుళ్ల బెడద తప్పడం లేదు.రాయలసీమ రైతులు వేరుశెనగ సాగుకు బదులుగా కంది సాగుపై ఆసక్తిగా ఉన్నారు. రాయలసీమలో 2025 ఖరీఫ్‌లో ఏకంగా 5.59 లక్షల ఎకరాల్లో కంది సాగు చేశారు. వేరుశెనగతో పోలిస్తే కంది సాగుకు పెట్టుబడి తక్కువ.. ఎకరా కంది సాగుకు పెట్టుబడి సగటున రూ.20 వేల నుంచి రూ.25 వేలు అవుతోంది. ఎకరాకు 5 క్వింటాళ్లు దిగుబడి వచ్చినా రూ.40వేలు ఆదాయం వస్తోందని చెబుతున్నారు. కొంతమంది రైతులకు ఎకరాకు 9 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కంది క్వింటాకు రూ.8,450 పలకడంతో రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కందిలో పంటకాలం ఎక్కువగా ఉండే రకాల్ని 30% రాయితీపై ఎకరాకు 4 కిలోల చొప్పున రైతులకు అందిస్తోంది. దాదాపు 150 రోజులకు పంట వస్తుందని చెబుతున్నారు. రైతులు మాత్రం ప్రైవేట్ కంపెనీల విత్తనాల్ని కొనుగోలు చేస్తున్నారు.. ఇవి పంటకాలం తక్కువ ఉంటాయంటున్నారు. ఈ విత్తనాలు కిలో రూ.200 వరకు ఉంటాయి.. ఎకరాకు 6 కిలోల విత్తనాలు సరిపోతాయి. ప్రభుత్వం తక్కువ పంటకాలం ఉండే విత్తనాలపై రాయితీ ఇవ్వాలని కోరుతున్నారు

## అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్ట్

**శ్రీకాకుళం, జూన్ 9, పెన్ పవర్:** మరో నెల రోజుల్లో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారం కానుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించ బడునుంది. ఎప్పటికీ ప్రైవేటు ఎయిర్లైన్స్ తమ సర్వీసులను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాయి. దాదాపు ప్రపంచ ప్రఖ్యాత ప్రైవేట్ ఎయిర్లైన్స్ తమ సర్వీస్ లను నడపనున్నాయి. కానీ విశాఖ తో పాటు నగరం అనుసంధానంగా ఉండే ప్రాంతాల నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు ప్రయాణ భారం కానుంది. అంతర్గత రహదారులు ఉన్నా.. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తేనే రవాణా ఇబ్బందులు తొలుగుతాయి. లేకుంటే చాలా ఇబ్బందికరమే. 50 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో రవాణాకు రెండు గంటల సమయం పట్టి అవకాశం ఉంది. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు మూడు నుంచి నాలుగు మార్గాలు ఉన్నాయి. అయితే ట్రాఫిక్ సమస్య దృష్టిలో ఏ మార్గంలో వెళ్లిన గంటన్నరకు పైగా సమయం పట్టి అవకాశం ఉంది. దీనిపై అధికార యంత్రాంగం కూడా అధ్యయనం చేసినట్లు తెలుస్తోంది. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు ప్రధానంగా హనుమంతవాక, ఎండాడ, పీఎం పాలెం, మధురవాడ, కొమ్మాది, మారికవలస, అనంతపురం మీదుగా భోగాపురం వెళ్లాలంటే కచ్చితంగా 1.50 గంటల సమయం పట్టనుంది.అనకాపల్లి నుంచి భోగాపురం చేరుకోవాలంటే 80 కిలోమీటర్లు ప్రయాణించాలి. గంటన్నరలోగా చేరుకోవచ్చు. దానికి కారణం జాతీయ రహదారి ఉండడమే. 16వ నెంబర్ జాతీయ రహదారి ఉంది. అనకాపల్లి నుంచి ఎన్ హెచ్ 16 బైపాస్ మీదుగా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేరుకోవచ్చు.. స్టీల్ ప్లాంట్ నుంచి బయలుదేరాలి అనుకుంటే.. విశాఖ నగరానికి టచ్ చేయకుండా లంకెలపాలెం, సబ్బవరం మీదుగా ఎన్హెచ్ 16 ఎక్కి ఆనందపురం నుంచి భోగాపురం వెళ్లడానికి 1. 40 గంటల సమయం పడుతుంది. గాజువాక నుంచి కూడా అంతే..

విశాఖ నగరవాసులు భీమిలి మీదుగా చేరుకోవాలి అనుకున్నా గంటన్నర సమయం పడుతుంది హనుమంతువాక నుంచి అడవివరం, ఆనందపురం మీదుగా భోగాపురానికి 1.40 గంటల సమయం పట్టి అవకాశం ఉంది. అయితేభో గాపురం ఎయిర్పోర్ట్ కు ప్రత్యేకంగా రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కఠిన ఆంక్షలు అమలు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే విఎంఆర్డిఏ ఏడు రహదారులను ప్రతిపాదించింది. వాటిని అందుబాటులోకి తెస్తే కానీ.. భోగాపురం ఎయిర్పోర్ట్ కు ప్రయాణభారం తప్పదు.

## అయ్యన్న వారసులకు లైన్ క్లియర్

**శ్రీకాకుళం, జూన్ 9, పెన్ పవర్:**
ఏపీలో ఇప్పుడు అందరి దృష్టి నర్సీపట్నం నియోజకవర్గం పై పడింది. అక్కడ టిడిపి నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా కూడా ఉన్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో తప్పుకుంటానని అయ్యన్నపాత్రుడు పలుమార్లు ప్రకటించారు. ఇటీవల తిరుమల శ్రీవారిని దర్శించుకుని కూడా ఇదే మాట చెప్పారు. వయసు రీత్యా అయ్యన్నపాత్రుడు క్రియాశీలక రాజకీయాలకు దూరం కావడం ఖాయం. ఎందుకంటే స్పీకర్ లాంటి గౌరవప్రదమైన, రాజ్యాంగబద్ధ పదవి అనుభవిస్తుండడంతో ఆయన పొలిటికల్ గా రిటైర్మెంట్ అవుతారు. అయితే ఆయన తరువాత నర్సీపట్నం నుంచి ఎవరు పోటీ చేస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న. నిన్నటి వరకు ఆ నియోజకవర్గ బాధ్యతలు చూసేవారు ఆయన కుమారుడు విజయ్. ఇప్పుడు రాజ్యసభకు ఎంపిక కావడంతో మరింత యాక్టివ్ అవుతారు. కానీ నర్సీపట్నం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఆయనకు లేదు. ఎందుకంటే ఆయన ఆరేళ్లపాటు రాజ్యసభ పదవిలో ఉంటారు. అందుకే ఇప్పుడు నర్సీపట్నంపై పెద్ద చర్చ నడుస్తోంది.అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీకి అత్యంత వీర విధేయుడు. అదే సమయంలో ముక్కుసూటి మనిషి కూడా. టిడిపి ఆవిర్భావం నుంచి అదే పార్టీలో కొనసాగుతూ వచ్చారు అయ్యన్నపాత్రుడు. ఎన్ని పార్టీల నుంచి ఆహ్వానం వచ్చినా ఆయన మాత్రం వెళ్లలేదు. పార్టీ కష్ట కాలంలో ఉంటే సైలెంట్ గా ఊరుకోలేదు కూడా. తనలోనున్న ఫైర్ బ్రాండ్ ఎప్పటికీ తగ్గలేదు. అయితే తండ్రి మాదిరిగానే దూకుడుగా ఉండేవారు విజయ్. అదే ఆయనకు కలిసి వచ్చింది. రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసేందుకు దోహద పడింది. సుదీర్ఘకాలం ఐటీడీపీకి సేవలు అందించారు విజయ్. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కేసులతో వెంటాడిన భయపడలేదు. వచ్చే ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి విజయ్ పోటీ చేస్తారని అంతా ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు రాజ్యసభకు ఎంపిక కావడంతో అయ్యన్న వారసుడు ఎవరు అనేది ప్రశ్న.2029 ఎన్నికల నాటికి విజయ్ తన రాజ్యసభ పదవిని మూడేళ్ల పాటు పూర్తి చేసుకుంటారు. అప్పటికి మూడేళ్ల సమయం ఉంటుంది ఆయనకు. అయితే రాజ్యసభకు రాజీనామా చేసి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతారా? ఆ రాజ్యసభ పదవికి వేరొకరికి ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది. పోనీ విజయ్ కాకుంటే ఇతర నేతలకు టికెట్ ఇస్తామంటే.. అయ్యన్న కుటుంబానికి కాదని టిడిపి శ్రేణులు ఆదరించే అవకాశమే లేదు. అయితే అయ్యన్నపాత్రుడు రెండో కుమారుడు రాజేష్ ఉన్నారు. ప్రస్తుతం నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ గా వ్యవహరిస్తున్నారు. రాజేష్ ను పోటీలో పెట్టి అయ్యన్నపాత్రుడు తో పాటు విజయ్ గెలిపించుకుంటారన్న టాక్ ఉంది.. మొత్తానికి అయితే అయ్యన్నపాత్రుడు తన పెద్ద కుమారుడిని రాజ్యసభకు పంపించి.. చిన్న కుమారుడిని ఎమ్మెల్యేగా చేసి.. పిల్లలిద్దరి రాజకీయ భవిష్యత్తును చూసి ఆనందిస్తారన్నమాట. కానీ చాలా రాజకీయ కుటుంబాలు ఉన్నాయి కానీ.. అయ్యన్నపాత్రుడు లాంటి అవకాశం ఎవరికీ దక్కదన్న మాట.

# ఏపీలో సరికొత్త సోషల్ ఇంజనీరింగ్

**విజయవాడ, జూన్ 9, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక సరికొత్త సోషల్ ఇంజనీరింగ్ ప్రయోగానికి జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. కేవలం ఒకే వర్గానికి పరిమితమైన పార్టీగా జనసేనపై ప్రత్యర్థులు వేస్తున్న ముద్రను చెరిపేస్తూ.. కులాలను కలపడం అనే తన మూల సిద్ధాంతాన్ని ఆయన క్షేత్రస్థాయిలో సీరియస్ గా అమలు చేస్తున్నారు. ఎన్నికల విజయం అనంతరం ఆయన తీసుకుంటున్న రాజకీయ నిర్ణయాలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను గమనిస్తే, రాష్ట్రంలో సుస్థిరమైన రాజకీయాలు, సామాజిక సమతుల్యతను సాధించడమే లక్ష్యంగా పవన్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.జనసేన పార్టీకి కాపు సామాజికవర్గం ప్రధాన కోర్ ఓటు బ్యాంక్ అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. అయితే, ఆ వర్గానికి సముచిత ప్రాధాన్యత ఇస్తూనే, ఇతర సామాజికవర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా పవన్ కల్యాణ్ సమదృష్టిని ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం జనసేన తరఫున గెలిచిన ఇద్దరు లోక్‌సభ ఎంపీలు కాపు సామాజికవర్గానికి చెందిన వారే కావడంతో.. తాజాగా వచ్చిన రాజ్యసభ ఎంపీ స్థానాన్ని ఇతర వర్గానికి కేటాయించడం ఆయన రాజకీయ పరిణతికి నిదర్శనం. రాజకీయాల్లో కేవలం సమీకరణాలకే పరిమితం కాకుండా, పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందనే బలమైన భరోసాను ఆయన ఈ నిర్ణయం ద్వారా క్యాడర్‌కు పంపారు.ఈ సామాజిక సమతుల్యతపై పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో పార్టీ కోసం పనిచేసి, ప్రస్తుతం పార్టీలో లేని
జేడీ లక్ష్మీనారాయణ లాంటి నేతలను ఆయన ప్రస్తావిస్తూ.. ఒకవేళ ఆయన ఇప్పుడు పార్టీలో ఉండి ఉంటే కచ్చితంగా ఈ రాజ్యసభ అవకాశం ఆయనకే ఇచ్చి ఉండేవాడినని ఓపెన్‌గా ప్రకటించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అంతరార్థం ఒక్కటే.. పార్టీ కోసం నిలబడే వారి విషయంలో తాను కులమతాల పట్టింపులను అస్సలు చూడనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేవలం ఒకే కులం ముద్ర పడకుండా, సర్వమానవ సమానత్వం అనే జనసేన ఆశయాలకు అనుగుణంగా ఆయన నడుచుకుంటున్న తీరు విశ్లేషకులను సైతం ఆకర్షిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి కేవలం ఐదేళ్ల పరిపాలనకే పరిమితం కాకూడదని, రాబోయే పదిహేనేళ్ల పాటు ఈ బంధం బలంగా కొనసాగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం సాధ్యం కావాలంటే కేవలం పార్టీ అగ్రనాయకత్వాలు కలిస్తే సరిపోదని, క్షేత్రస్థాయిలో విభిన్న కులాలు, వర్గాల మధ్య సఖ్యత ఏర్పడాలని ఆయన బలంగా నమ్ముతున్నారు. ఈ 'కులాల కలయిక' అనే కాన్సెప్ట్ సక్సెస్ అయితేనే కూటమి సుస్థిరంగా ఉంటుందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి సాధ్యమవుతాయని ఆయన ఒక దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు వెళు
తున్నారు.రాజకీయంగా ఈ విధమైన సోషల్ ఇంజనీరింగ్ ప్రయోగాలు గతంలో చాలా తక్కువ మంది నేతలే చేశారు. ప్రాంతీయ పార్టీలు సాధారణంగా తమ కోర్ ఓటు బ్యాంక్‌ను దాటి బయటకు
రావడానికి సాహసించవు. కానీ పవన్ కల్యాణ్ భవిష్యత్తు రాజకీయాల కోసం ఈ రిస్క్ తీసుకుంటున్నారు. పార్టీ అంతర్గత పదవుల నుంచి, ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల వరకు అన్ని వర్గాలకు, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు , మైనారిటీలకు తగిన ప్రాధాన్యత కల్పించేలా ఆయన ఒక రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేసిన తాత్కాలిక వ్యూహం కాదని, ఏపీ రాజకీయాల్లో ఒక శాశ్వత మార్పు కోసం వేస్తున్న పునాది అని చెప్పవచ్చు. పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న ఈ వైఖరి జనసేన పార్టీని ఒక సరికొత్త లీగ్‌లోకి తీసుకెళ్తోంది. "అధికారాన్ని పంచుతూ అందరినీ కలుపుకుపోతా" అనే స్థాయికి ఆయన ఎదిగారు. కులాల మధ్య ఉన్న అంతరాలను తొలగించి, రాజకీయంగా అందరికీ భాగస్వామ్యం కల్పించాలనే ఆయన ప్రయత్నం ఏ మేరకు సఫలీకృతమవుతుందో రాబోయే రోజుల్లో తేలనుంది.

# గోదారోళ్లు... ఆ మాత్రం ఉండాల్సిందే...

**రాజమండ్రి, జూన్ 9, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించారు. సిద్ధాంతంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశాఖపట్నం, రాయలసీమ జిల్లాలలో పరిశ్రమలు కోసం భూములు కావాలంటే ఇచ్చేందుకు ముందుకు వస్తారని.. కానీ గోదావరి జిల్లాలలో సెంటు భూమి కూడా ఇచ్చేందుకు అంగీకరించరంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.గోదావరి జిల్లాలలో భూముల ధరలు భారీగా ఉండటంతో భూమిని సేకరించడం కష్టంగా ఉందనే అభిప్రాయాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు. రాయలసీమ, విశాఖ జిల్లాలలో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తుండటంతో అక్కడికి పరిశ్రమలు వస్తున్నాయని.. గోదావరి జిల్లాలలో భూములు ఇచ్చేందుకు ముందుకు రాకపోవటంతో పరిశ్రమలు తక్కువగా వస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.ఉభయ గోదావరి జిల్లాలలో భూముల ధరలు ఇంతలా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. వ్యవసాయం, పారిశ్రామికీకరణ, రవాణా సౌకర్యాలు, నగరీకరణ వంటి అంశాలు ఇందుకు ప్రధాన కారణాలు. డెల్టా ప్రాంతంలోని సారవంతమైన నేలలు వ్యవసాయానికి అత్యంత అనుకూలం. దీంతో ఇక్కడి రైతులు వరితో పాటుగా చేపలు, రొయ్యల సాగు వంటి ఆక్వాకల్చర్ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. వాణిజ్య పంటలు బాగా పండే కారణంగా గోదావరి జిల్లాలలో భూములకు మంచి డిమాండ్ ఉంటుంది. ఆక్వా సాగు ద్వారా లాభాలు గడిస్తూ ఉండటంతో ఇక్కడి రైతులు భూములు అమ్మేందుకు ఆసక్తి చూపించరు. అలాగే ఈ జిల్లాల మీదుగా జాతీయ రహదారులు, రైల్వేలైన్లు ఉండటంతో వీటికి ఆనుకుని ఉన్న భూముల ధరలకు కూడా రెక్కలు వచ్చాయి.ఇక కాకినాడ, ఏలూరు, రాజమండ్రి, భీమవరం, అమలాపురం, పాలకొల్లు వంటి పట్టణాలు క్రమంగా విస్తరిస్తూ ఉండటటంతో.. ఈ ఏరియాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ పెరుగుతోంది. ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారు.. తిరిగి ఇక్కడ పెట్టుబడులు పెడుతూ ఉండటం కూడా భూముల ధరలు పెరగడానికి కారణమని నిపుణులు చెప్తున్నారు.

# అనకాపల్లి జిల్లాలో 'రియల్' బూమ్ షురూ

**విశాఖపట్టణం, జూన్ 9, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా జిల్లాల వారీగా అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ఆయా రంగాల వారీగా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాలకు పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం.. పారిశ్రామిక ప్రగతితో నగరాలు, పట్టణాలతో పాటుగా పల్లె ప్రాంతాల రూపురేఖలు మార్చే ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుండటంతో.. జిల్లాల్లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రగతి వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఒకప్పుడు బెల్లం, చెరకు, మామిడికి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా ఇప్పుడు పరిశ్రమలను ఆకర్షించడంలో ముందంజలో ఉంది. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్, వారీ ఎనర్జీస్, లారస్ ల్యాబ్స్, బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్, లిథియం అయాన్ సెల్ ఫ్యాక్టరీ తదితర కంపెనీలు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటవుతున్నాయి. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కావడంతోపాటు.. నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడటంతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది.అనకాపల్లి జిల్లాలోని పరవాడ, అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్ల నిర్మాణం ఊపందుకుంది. ఎస్ రాయవరం, నక్కపల్లి, యలమంచిలి, పాయకరావుపేట మండలాల్లో స్థిరాస్థి రంగం ఇటీవలి కాలంలో బాగా పుంజుకుందని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి జిల్లాలో ఎకరం భూమి రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉండేదని.. ఇప్పుడు ఎకరా రూ.కోటి వరకు పలుకుతోందని టాక్ వినిపిస్తోంది. విశాఖపట్నం తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనకాపల్లి జిల్లావైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు వ్యాపారులు అనకాపల్లి జిల్లాలో స్థలాల కొనుగోలుపై ఫోకస్ పెట్టినట్లు చెబుతున్నారు. నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో స్థలాలకు గిరాకీ పెరిగిందంటున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో భూముల ధరలు మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

పరిశ్రమల ఏర్పాటు వల్ల భూములకు డిమాండ్ పెరగడంతో ఇటీవల కాలంలో ఈ జిల్లాలో రిజిస్ట్రేషన్లు కూడా భారీగా పెరిగాయి.అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి నుంచి భోగాపురం వరకు సెమీ రింగ్ రోడ్డు కూడా సిద్ధమవుతోంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే గంటన్నరలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లొచ్చు. సెమీ రింగ్ రోడ్డు రాకతో అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి చెందడం ఖాయమంటున్నారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటైన, త్వరలోనే రాబోతున్న పరిశ్రమలకు ఎయిర్‌పోర్టు అనుసంధానం వరంగా మారనుంది. అంతే కాకుండా తుని, పాయకరావుపేట సమీపంలో ఎయిర్ స్ట్రిప్ ప్లాన్ చేస్తున్నారు. అనకాపల్లి - పాయకరావు పేట జాతీయ రహదారి వెంట చిన్న చిన్న వ్యాపారాలు మొదలయ్యాయి. విశాఖపట్నంతో అనకాపల్లి జిల్లాకు రోడ్డు అనుసంధానం కూడా పెరగడం కూడా కలిసి వస్తుందని భావిస్తున్నారు. అనకాపల్లి, నక్కపల్లి, పరవాడ, పాయకరావుపేట ప్రాంతాలు పెట్టుబడికి అనుకూలమని కొందరు స్థిరాస్థి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభమైతే ఇక్కడ స్థలాల రేట్లు మరింత పెరుగుతాయని.. అనకాపల్లి మెగా స్టీల్ సిటీగా మారబోతుందని అంచనా వేస్తున్నారు.రాబోయే రోజుల్లో మరికొన్ని పరిశ్రమలు రాబోతున్నాయని.. భవిష్యత్తులో నక్కపల్లి మండలం పరిశ్రమలకు కేంద్రంగా మారబోతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు అనకాపల్లి ప్రాంత ప్రజలు ఉపాధి కోసం విశాఖపట్నం వెళ్లేవారు.. పరిశ్రమల ఏర్పాటుతో అనకాపల్లి జిల్లాలోనే భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతోపాటు.. విశాఖ డివిజన్ పరిధిలోకి వెళ్లిన అనకాపల్లి, నర్సీపట్నం, యలమంచిలి రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా నుంచి చెరుకు, మామిడి పంట ఎగుమతి అవుతున్నాయి. అలాగే యలమంచిలి, పాయకరావుపేటలో మామిడి తాండ్ర కుటీర పరిశ్రమతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సమీపంలోనే మంచినీటి సరస్సు ఉండటంతో పర్యావరణ పరంగానూ అభివృద్ధి జరుగుతోంది.పరవాడ, అచ్యుతాపురంలో పెద్ద ఎత్తున అపార్ట్‌మెంట్లు, ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. అనకాపల్లి విశాఖపట్నానికి దాదాపు 40 కిలో మీటర్ల దూరంలో ఉంది.. గంటలోపే విశాఖపట్నం నుంచి అనకాపల్లి చేరుకోవచ్చు. రాబోయే రోజుల్లో విశాఖపట్నం, అనకాపల్లి జంట నగరాలుగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే అనకాపల్లిలోని కొన్ని ప్రాంతాలు విశాఖపట్నంలో కలిసిపోయాయి. రాబోయే రోజుల్లో పరిశ్రమలతో పాటుగా ఐటీ కంపెనీలను అనకాపల్లి వరకు విస్తరించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ కారణాలతో అనకాపల్లి జిల్లాలో రియల్ బూమ్ మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో చాలామంది ముందు చూపుతో అక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.



# పింక్ వైబ్స్‌లో నభా నటేష్... ఫ్యాన్స్‌ను ఫిదా చేసిన లక్కీ లుక్!

టాలీవుడ్ 'ఇస్మార్ట్ బ్యూటీ' నభా నటేష్ తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో ఆమె దేవకన్యలా మెరిసిపోతున్న స్టూడియో పోర్ట్రెయిట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. కేవలం మోడ్రన్ దుస్తుల్లోనే కాదు, ట్రెడిషనల్ లుక్‌లోనూ తనను కొట్టేవారే లేరని ఈ కన్నడ కస్తూరి నిరూపించింది. "ఒష్ట్రవ ంశీఔఅవంం శీట ంఆఎజూశ్రీఎ ఎవఆఅస్త్ర" అంటూ నభా పెట్టిన క్యాప్షన్, ఆమె క్యూట్ స్మైల్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**దేవకన్యలా మెరిసిన ఇస్మార్ట్ పాప:**

ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో నభా నటేష్ వేసుకున్న కాస్ట్యూమ్ చాలా రిచ్‌గా, క్లాసిక్‌గా ఉంది. ప్యాస్టెల్ డస్టీ-రోజ్ కలర్ జార్జెట్ చీరపై చేసిన జర్దోజీ ఎంబ్రాయిడరీ, చిన్న చిన్న క్రిస్టల్ డిజైన్స్ ఆమెకు రాయల్ లుక్ తెచ్చిపెట్టాయి. ఇక దీనికి మ్యాచింగ్‌గా బంగారు తీగలతో హెవీగా వర్క్ చేసిన షీర్ బ్లౌజ్, దానికి ఉన్న టాసెల్ స్లీవ్స్ డ్రెసింగ్ స్టైల్‌ను మరింత నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

**ముత్యాల హారం.. తలలో గులాబీలు:**

ఈ ట్రెడిషనల్ లుక్‌కు తగ్గట్టుగా నభా జ్యువెలరీ సెలక్షన్ కూడా అద్భుతంగా ఉంది. మెడలో కుందన్ పెండెంట్ ఉన్న ముత్యాల చోకర్ నెక్లెస్, చేతులకు సాంప్రదాయ బంగారు గాజులు ధరించింది. వీటన్నింటికీ మించి, తన జుట్టును వెనక్కి చక్కగా లో-బన్‌లా ముడివేసి, దానికి అలంకరించిన తాజా పింక్ గులాబీ పువ్వులు ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. లైట్ మేకప్, న్యూడ్-పింక్ లిప్‌స్టిక్‌తో నభా వెలిగిపోయింది.

**2026లో రెండు భారీ పాన్ ఇండియా సినిమాలు:**

'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో రామ్ పోతినేని సరసన నటించి టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న నభా నటేష్, ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉంది. ఆమె నటిస్తున్న రెండు భారీ సినిమాలు నాగబంధం, స్వయంభూ ఈ ఏడాది రిలీజ్ కు సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ రెండు సినిమాలు ఆమె కెరీర్‌ను మరో మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తోంది.గ్లామర్ షోతో కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టే నభా నటేష్, ఇలా పద్ధతైన పట్టుచీర లాంటి సాంప్రదాయ లుక్‌లో కనిపించేసరికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఇన్స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు పెట్టిన కొద్దిసేపట్లోనే లక్షల్లో లైకులు, కామెంట్ల వర్షం కురుస్తోంది. అటు నటనలో, ఇటు ఫ్యాషన్‌లో ఎప్పటికప్పుడు తన వైవిధ్యాన్ని చూపిస్తున్న ఈ ఇస్మార్ట్ బ్యూటీ రాబోయే పాన్ ఇండియా సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.



ఆధునిక పవర్ డ్రెస్సింగ్ లుక్‌తో చిక్ ఇండోర్ పోర్ట్రెయిట్‌లో రుక్సార్ ధిల్లాన్ స్టన్స్

## ఆఫ్ఘన్‌తో వన్డే సిరీస్.. భారత్ తుది జట్టు ఇదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్తాన్‌తో ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో ఇన్నింగ్స్, 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టీమిండియా సిరీస్‌ను గ్రాండ్‌గా ఆరంభించింది. ఈ టెస్టు ద్వారా భారత జట్టుకు కావాల్సినంత ప్రాక్టీస్ లభించింది. ముఖ్యంగా లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ లాంటి యువ ఆటగాడు తనను తాను నిరూపించుకోవడానికి ఇదొక చక్కని వేదికగా నిలిచింది. టెస్టు మ్యాచ్ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి జూన్ 13, 17, 20 తేదీల్లో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై పడింది.

**కోహ్లి ఔట్.. రోహిత్, హార్దిక్ ఇన్:**

గాయం కారణంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఈ వన్డే సిరీస్‌కు దూరం కావడంతో, అతడి స్థానంలో యశస్వి జైస్వాల్‌ను సెలక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, చాలా రోజుల తర్వాత ఇషాన్ కిషన్ సైతం వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఇక గాయాల నుంచి కోలుకున్న ఓపెనర్ రోహిత్ శర్మ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తి ఫిట్‌నెస్ సాధించి జట్టులో చేరారు. దీంతో తొలి వన్డేలో భారత తుది జట్టు కూర్పుపై క్రికెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతుంది.

ఇషాన్ కిషన్ ఫుల్ ఫామ్‌లో ఉన్నా.. జైస్వాల్‌కే నా ఓటు!

టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ.. తొలి వన్డే కోసం తన అంచనా జట్టును ప్రకటించారు. ఐపీఎల్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 602 రన్స్ చేయడంతో పాటు కెప్టెన్‌గానూ దుమ్ములేపిన ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టడం గమనార్హం. టీ20 వరల్డ్ కప్ 2026లోనూ రాణించిన ఇషాన్ కంటే.. యశస్వి జైస్వాల్‌కే తుది జట్టులో పెద్దపీట వేయాలని అభిషేక్త నాయర్ సూచించారు.

**బ్యాటింగ్ లిస్ట్ ఇదే:**

తొలి వన్డేలో కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. విరాట్ కోహ్లి లేని వన్‌డౌన్ (నెం.3) స్థానంలో యశస్వి జైస్వాల్‌కి అవకాశం ఇవ్వాలి.. మూడో స్థానంలోనూ జైస్వాల్ బాగా రాణిస్తాడు.. శ్రేయస్ అయ్యర్ నాలుగో స్థానంలో, కేఎల్ రాహుల్ ఐదో స్థానంలో ఆడనుండగా, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, హర్ష్ దూబే వరుసగా 6, 7, 8 స్థానాల్లో బ్యాటింగ్‌కు చేయాలని అభిషేక్ నాయర్ వెల్లడించారు. ఇక తన జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు గుర్నూర్ బ్రార్కు చోటివ్వగా, స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ను తీసుకున్నాడు.

**ఐపీఎల్ ప్రదర్శనల లెక్కలు ఇవే:**

ఇషాన్ కిషన్ (SRH): ఐపీఎల్ 2026లో 602 పరుగులతో వీరవిహారం చేశాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.

యశస్వి జైస్వాల్ (RR): రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్‌గా 16 మ్యాచ్‌లలో 427 రన్స్ సాధించాడు.

ప్రస్తుత ఫామ్ దృష్ట్యా ఇషాన్‌ను ఆడించే అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, అభిషేక్ నాయర్ మాత్రం జైస్వాల్ వైపే మొగ్గు చూపడం విశేషం.

**తుది జట్టు అంచనా:**

1 రోహిత్ శర్మ ఓపెనర్
2 శుబ్‌మన్ గిల్ ఓపెనర్ & కెప్టెన్
3 యశస్వి జైస్వాల్ -టాప్ ఆర్డర్ బ్యాటర్
4 శ్రేయస్ అయ్యర్ -మిడిల్ ఆర్డర్ బ్యాటర్
5 కేఎల్ రాహుల్ -వికెట్ కీపర్ బ్యాటర్
6 హార్దిక్ పాండ్యా -ఆల్‌రౌండర్
7 వాషింగ్టన్ సుందర్ -ఆల్‌రౌండర్
8 హర్ష్ దూబే -ఆల్‌రౌండర్
9 కుల్దీప్ యాడవ్ -స్పెషలిస్ట్ స్పిన్నర్
10 అర్ష్‌దీప్ సింగ్ -పేసర్
11 గుర్నూర్ బ్రార్ -పేసర్

# క్రికెట్ ఆడిన ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ టీమ్.. నెట్టింట వీడియోలు వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిఫా వరల్డ్ కప్ 2026 మెగా టోర్నమెంట్‌కు సమయం దగ్గరపడుతుండటంతో అన్ని జట్లు సన్నాహకాల్లో మునిగిపోయాయి. అయితే, మైదానంలో ఎప్పుడూ అత్యంత సీరియస్‌గా ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేసే ఇంగ్లాండ్ (జుఅస్త్రశ్రీఖఅఎ) జట్టు.. ఈసారి రూట్ మార్చింది. తమ ట్రైనింగ్ సెషన్‌లో కాసేపు ఫుట్‌బాల్‌ను పక్కన పెట్టి, చేతికి క్రికెట్ బ్యాట్ పట్టి సందడి చేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన విజువల్స్ నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.

**ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో క్రికెట్:**

ఇంగ్లాండ్ క్రీడా సంస్కృతిలో క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన స్థానం ఉంది. వరల్డ్ కప్ క్యాంప్‌లో ఆటగాళ్ల ఒత్తిడిని తగ్గించడానికి కోచింగ్ స్టాఫ్ ఈ వినూత్న ప్లాన్ వేశారు. ఫుట్‌బాల్ స్టార్స్ అందరూ బ్యాట్లు, బాల్స్ పట్టుకుని సాంప్రదాయ క్రికెట్ ఆడుతూ ఎంజాయ్ చేశారు. ప్లేయర్స్ మధ్య ఉన్న పోటీతత్వం, హాస్యం ఈ సెషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొందరు ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ ప్లేయర్స్ మైదానంలో అద్భుతమైన బ్యాటింగ్, ఫీల్డింగ్ స్కిల్స్ ప్రదర్శించారు.

**ఒత్తిడిని జయించేందుకే ఈ ప్లాన్:**

సుదీర్ఘమైన వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు ముందు ఆటగాళ్లు మానసికంగా అలసిపోకుండా , జట్టులో ఐక్యతను పెంపొందించడానికి ఇలాంటి భిన్నమైన క్రీడలను ట్రైనింగ్ షెడ్యూల్‌లో చేర్చడం ఒక వ్యూహమని కోచింగ్ సిబ్బంది తెలిపారు. నిరంతరం ఒకే రకమైన ప్రాక్టీస్ చేయడం కంటే.. ఇలా కాసేపు వేరే ఆట ఆడటం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ప్లేయర్స్ మధ్య బాండింగ్ కూడా పెరుగుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**నెట్టింట అభిమానుల కామెంట్స్ వర్షం:**

ఇంగ్లాండ్ ప్లేయర్స్ క్రికెట్ ఆడుతున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా మా ఫుట్‌బాల్ హీరోలు క్రికెట్‌లోనూ సెంచరీ కొట్టేలా ఉన్నారు అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. స్టేడియం వెలుపల కనిపిస్తున్న ఈ సంతోషం, ఐక్యత.. 'త్రీ లయన్స్' (ఒష్ట్రీవవ ాఆశీఅం) వరల్డ్ కప్ బరిలోకి దిగినప్పుడు కూడా కొనసాగి, జట్టుకు విజయాలను తెచ్చిపెట్టాలని ఇంగ్లాండ్ అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లకు ముందు భారత్?కి షాక్.. గాయంతో సిరాజ్ ఔట్, అతడికి ఛాన్స్!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో త్వరలో జరగబోయే టీ20 సిరీస్‌ల కోసం బీసీసీఐ జూన్ 6వ తేదీన భారత జట్టును ప్రకటించింది. గాయాలు, సీనియర్లకు విశ్రాంతి, సరికొత్త రికార్డులతో ఈ జట్టు ఎంపిక ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ సిరీస్‌ల కంటే ముందే భారత జట్టుకి బిగ్ షాక్ తగిలింది. ఇండియన్ స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చీలమండ గాయంతో దూరం అయ్యాడు.



**మహమ్మద్ సిరాజ్ ఔట్.. ప్రసిద్ధ్ కృష్ణ ఇన్!**

భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ గాయం కారణంగా ఈ రెండు టీ20 సిరీస్‌లకు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 (ఖూూ 2026) ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ సందర్భంగా సిరాజ్ మడిమకు (ూఅన్క్రీవ) గాయమైంది. ఆ నొప్పిని భరిస్తూనే అతడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. కానీ, రాబోయే సుదీర్ఘ అంతర్జాతీయ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని, అతడి వర్క్‌లోడ్‌ను మేనేజ్ చేయడానికి విశ్రాంతి తీసుకోవాలని బీసీసీఐ మెడికల్ టీమ్ సూచించింది. సిరాజ్ స్థానంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకున్నారు.

**కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్.. సూర్యకుమార్ కు రెస్ట్:**

ఈ జట్టు ప్రకటనలో అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం ఏంటంటే.. శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టుకు కెప్టెన్‌గా నియమించడం.. 2026 టీ20 వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో అయ్యర్ పగ్గాలు చేపట్టనున్నాడు. సూర్యకుమార్ ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. అలాగే యువ ఆటగాడు తిలక్ వర్మకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

**సచిన్ రికార్డ్‌ను బద్దలు కొట్టిన వైభవ్:**

ఈ స్క్వాడ్ సెలెక్షన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన హైలైట్.. 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీకి టీమిండియా నుంచి పిలుపు రావడం. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆరెంజ్ క్యాప్ (ాతీఖఅస్త్రవ ఝఖజూ), మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (MVP) అవార్డులను గెలుచుకున్న వైభవ్‌కు జాతీయ జట్టులో చోటు దక్కింది.

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌లకు భారత జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివం దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com